సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 30 జూన్ 2024 పేజీలు 12

## యూనివర్సిటీల వీసీల్లో 50శాతం పోస్టులను

# బీసీలకు ఇవ్వాలి

- 50శాతం నామినేటెడ్ పోస్టులను బిసిలకే ఇవ్వాలి
- బీసీ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి
- పిసిసి అధ్యక్ష పదవి బీసీలకే ఇవ్వాలి
- మెడికల్ సీట్లలో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య



హిమాయత్నగర్,మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలకు నియమించే వైస్ ఛాన్సలర్ పోస్టులలో బిసిలను 50 శాతం నియమించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృాఎష్ణయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా నామినేటెడ్ పోస్టుల్లో 50 శాతం కోటా ఇవ్వాలన్నారు. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృాఎష్ణ, అనంతయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్.కృాఎష్ణయ్య మాట్లాడారు. ప్రస్తుతం జరగబోయే యూనివర్సిటీ వైస్ చాన్సలర్ నియామకాలలో బీసీలకు 50 శాతం పోస్టులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమైన జేఎన్ టీయూహెచ్, పాలమూరు, ఉస్మానియా, శాతవాహన యూనివర్సిటీలలో పోస్టులను బీసీలకు కేటాయించి, హైయర్ ఎడ్యుకేషన్ కౌన్సిలర్ కూడా బీసీలకు కేటాయించాలని అన్నారు. యూనివర్సిటీలలో దాదావు 2400 ప్రొఫెసర్ పోస్టులు, మిగతా 2లో

### జిహెచ్ఎంసి ఎన్నికల్లో

## బీజేపీ 96 సీట్లను సాధించాలి

### కేంద్ర గనుల శాఖామంత్రి జి.కిషన్ రెడ్డి



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; త్వరలో జరగనున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో 96 సీట్లను బీజేపీ గెలవాల్సిందేనని కేంద్ర గనుల శాఖామంత్రి జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం యూసఫ్ గూడ సవేరా ఫంక్షన్ హాల్ లో జుబ్లిహిల్స్ నియోజకవర్గ స్థాయి నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పారు చేశారు. ఉటివల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానలకు గాను 8సీట్లు గెలుచుకున్న విషయం తెల్సిందేనని బీసీపీ కిన్మరింత బలం చేకూరే విధంగా కొత్తవారికి బీజేపీబీలోకి ఆహ్వానించాలన్నారు.

### అక్రమ నిర్మాణాలపై

## చర్యలు తథ్యం

### భూసేకరణను వేగవంతం చేయాలి

### శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : అనుమతులు లేకుండా అందుకు భిన్నంగా చేపట్టే నిర్మాణాలపై ఉక్కు పాదం మోపాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేం దర్రెడ్డి స్పష్టం చేసారు. భవన నిర్మాణ అనుమతులను ప్రభుత్వం సులువు చేసిం దని నిర్మాణ దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తగు అనుమతులు పొంది నిర్మాణపరంగా ముందుకు సాగాలని కోరారు. మిగతా 2లో




# ఏది ఒరిజినల్ ? ఏది ఫేక్?

- అయోమయంలో విద్యార్థుల తల్లిదండ్రులు
- సిబిఎస్ఇ సిలబస్‌కు అనుమతులు లేకున్నా 400 అడ్మిషన్లు తీసుకున్న శ్రీ చైతన్య స్కూల్స్ యాజమాన్యం
- నిద్రమత్తులో విద్యాశాఖ అధికారులు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: ఫలానా స్కూలుకు అనుమతులు ఉన్నాయా లేదా అన్న సందేహాలు ప్రస్తుత పరిస్థితులలో తల్లిదండ్రుల కు రాకపోవడం శోచనీయం. అలాంటి పరిస్థితులు కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు కల్పిస్తున్నాయి. వింత వింత ప్రకటనలు ,రంగురంగుల కరపత్రాలతో వీధి వీధిన తిరుగుతూ తల్లిదండ్రులను ఆకర్షితులయ్యే విధంగా వారి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు వారి ప్రకటనలకు ఆకర్షితులవుతున్నారు. ముందుగా మా పాఠశాలలో అడ్మిషన్లు తీసు కుంటే రాయితీలు వర్తిస్తాయని వారిని ప్రలోభాలకు గురి చేస్తున్నారు. అప్పు చేసి ముందుగా రాయితీలను పొందాలని ఆత్రుతలో అడ్మిషన్లు తీసుకుంటున్నారు. తీరా పాఠశాలలు ప్రారంభమయ్యే దశలో పాఠశాలల భాగోతాలు వెలికి మిగతా 2లో

# ఏది ఒరిజినల్ ? ఏది ఫేక్?




**మొదటి పేజీ తరువాయి :** వచ్చేసరికి తలలు పట్టుకుంటున్నారు పిల్లల తల్లిదండ్రులు. ఇదే నిర్వాకం ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినపురం డివిజన్ జెడ్పి రోడ్లో నెలకొంది. అక్కడ పాఠశాలను సూచించే బోర్డు లేదు అయినా ఏకంగా 400 అడ్మిషన్లు తీసుకున్న పాఠశాల యాజమాన్యం కేవలం పాఠశాల పేరులో ఉన్న బ్రాండ్ తో తల్లిదండ్రులను బురిడీ కొట్టించిన విషయం వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న సదరు విద్యార్థుల తల్లిదండ్రులు లబోదిబోమంటూ పరుగు పరుగున పాఠశాల దగ్గరకు వచ్చి ఆందోళన చేపట్టారు. కేవలం స్టేట్ సిలబస్ పర్మిషన్ తీసుకొని సీబీఎస్సీ సిలబస్ ఉందని తల్లిదండ్రులకు చెప్పి అడ్మిషన్లు పొందినట్టు ఆందోళనలో బట్టబయలైంది. విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారులు పాఠశాలను సందర్శించి ఈ పాఠశాలకు సీబీఎస్సీ అనుమతులు లేవని ధ్రువీకరించి నోటీసులు అంటీన్ చారు. తదుపరి పాఠశాల కార్యాలయానీ సీజ్ చేశారు. ఎప్పటినుంచో అడ్మిషన్లు చేపడుతున్న విద్యాశాఖ అధికారులు వ్యవహరించిన తీరు పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ముందు మరో మారు ఆందోళనకు దిగారు. అడ్మిషన్లు అవుతున్న పట్టించుకోని అధికారులు .అడ్మిషన్లు పూర్తయిన తర్వాత అధికారుల హడావుడి నీ చూసి ఆచార్యానికి గురవుతున్నారు. ఇప్పుడు మా పరిస్థితి ఏంటని దిక్కుతోచని స్థితిలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క అధిక ఫీజులతో నడ్డి విరుస్తున్న పాఠశాల యాజమాన్యాలు, పిల్లల భవిష్యత్తు కోసం అప్పు అప్పు చేసి తీసుకువచ్చిన డబ్బులకు పాఠశాల నిర్వాహకుల వైఫల్యాలతో మోసపోతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా కల్పించేది ఎవరని వారు ప్రశ్నిస్తున్నారు?

## తెలంగాణ తొలి ప్రైవేట్ యూనివర్సిటీ, అనురాగ్ యూనివర్సిటీ 1వ స్నాతకోత్సవ వేడుక

- 1600 మంది విద్యార్థులకు కాన్వొకేషన్ సర్టిఫికెట్లు అందజేత
- అనురాగ్ యూనివర్శిటీ త్వరలో రెండు కొత్త స్కూల్‌లను అతి త్వరలో ప్రవేశపెట్టనుంది-లిబరల్ ఆర్ట్స్ (ఉదార కళలు, లా)
- బలమైన నైతిక విలువలను కలిగి ఉండండి: డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, చైర్మన్ యుబి దేశాయ్, అనురాగ్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్, ఐఐటి హైదరాబాద్ వ్యవస్థాపక డైరెక్టర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: 2024తెలంగాణలోని మొదటి ప్రైవేట్ విశ్వవిద్యాలయం, అనురాగ్ విశ్వవిద్యాలయం యొక్క 1వ స్నాతకోత్సవ వేడుక శనివారం ఘట్‌కేసర్‌లోని వెంకటాపూర్‌లోని యూనివర్సిటీ క్యాంపస్‌లో జరిగింది. ఎఎండి ఇండియా కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ చురివాలా, యాక్సెంచర్ బిజినెస్ గ్రూప్ లీడ్ అతుల్ అభ్యంకర్ కాన్వకేషన్ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 1600 మంది బి టెక్, ఎం టెక్, ఎంబిఎ, ఎమ్‌సిఎ, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, ఫార్మా డి, పట్టభద్రులయ్యారు. ప్రొఫెసర్ యుబి దేశాయ్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులతో ప్రమాణం చేయించారు. గూడా నికిత, జంగా మోనిక, దేవీనా నాయర్, పగిడోజు శివాని, బండారు భావన సీఎస్ఈలో మొదటి ఐదుగురు విద్యార్థులు, ముఖ్య అతిథులు సంజయ్ క్రివాలా, అతుల్ అభ్యంకర్ చేతుల మీదుగా మొదటి కాన్వొకేషన్ సర్టిఫికేట్ అందుకున్నారు. పల్లా రాఘవ రెడ్డి బంగారు పతకాలను బీటెక్‌లో కెమికల్ ఇంజినీరింగ్‌కు చెందిన ముళ్లపాటి సాకేత్‌రెడ్డికి, బీఫార్మసీలో ఎన్.ఆకాంక్షకు, రూ.20000 నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి విభాగంలో టాపర్‌లకు నగదు పురస్కారాలతో సత్కరించారు. పూణేలోని యాక్సెంచర్‌కు చెందిన బిజినెస్ గ్రూప్ లీడ్ అతుల్ అభ్యంకర్ 'లిఫ్ట్' అనే సంక్షిప్త రూపంగా సందేశం ఇచ్చారు. నేను మీకు నాలుగు మెసేజ్‌లు ఇవ్వాలనుకుంటున్నాను అని ఆయన విద్యార్థులకు చెప్పారు. క్యాంపస్ నుండి కార్పొరేట్ వరకు పరివర్తన, ప్రయాణం, ఫ్రెషర్లు వర్క్‌ప్లేస్‌లోకి ప్రవేశించినప్పుడు వారి పరిస్థితి ఎలా మారుతుంది అనే దాని గురించి ఆయన మాట్లాడారు. మీరు ఉత్సాహం, ఆందోళన, తెలియని విషయాలు, సవాళ్లను అనుభవిస్తారు. మీరు కొన్ని కొత్త విషయాలతో పాటు కళ్లు తెరిచే పాఠాలను కూడా నేర్చుకుంటారు. ఈ నాలుగు విషయాలను గుర్తుంచుకోండి అని ఆయన లిఫ్ట్ అనే సంక్షిప్త రూపాన్ని వివరించాడు. లెఫ్ట్‌లో ఎల్ అంటే లీడర్‌షిప్. నాయకత్వ పాఠాలు నేర్చుకోండి. ధోనీ నాయకత్వ పటిమను ఎలా ప్రదర్శిస్తుంటాడో ఉదాహరణగా చెప్పాడు. ఐ అంటే ఇన్నోవేషన్, సృజనాత్మకత . మీ అన్ని ప్రయత్నాలలో వినూత్నంగా ఉండండి. తన సృజనాత్మక షాట్‌లతో ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిన భారత క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్‌ను ఒక ఉదాహరణ చెప్పారు. అతను వినూత్న రీతిలో చేసే బ్యాటింగ్‌కు బాగా పేరు సంపాదించుకున్నారు. ఎఫ్ అంటే వశ్యత. మీ లక్ష్యాలు, ప్రణాళికలలో సరళంగా ఉండండి. టి అంటే టెక్నాలజీ, టాలెంట్/ప్రతిభ . సాంకేతికతతో పాటుగా, నిరంతరం నైపుణ్యాన్ని పెంచుకోండి, అని ఆయన అవుట్ గోయింగ్ గ్రాడ్యుయేట్లకు చెప్పాడు. ఎఎండి కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ చురివాలా విద్యార్థులు రెండు విషయాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. ఒకటి నైపుణ్యాలు, రెండవది క్రొత్తదాన్ని సృష్టించడం. వైవిధ్యం కోసం నైపుణ్యాలను ఉపయోగించండి. నిరంతర అభ్యాస వైఖరిని అభివృద్ధి చేయండి అని తెలిపారు అనురాగ్ యూనివర్శిటీ చైర్మన్ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇంజినీరింగ్ అనేది ఇన్నోవేషన్/ సృజనాత్మకత, ప్రాబ్లమ్ సాల్వింగ్‌గా/ సమస్యలను పరిష్కరించేదిగా నిర్వచించబడిన రంగం, అలాగే ఫార్మసీ అనేది జీవిత-పొదుపు, వ్యాపార నిర్వహణ కోసం మేనేజ్‌మెంట్ . ప్రపంచానికి ఆవిష్కర్తలు, సమస్య పరిష్కారాలు చేసే వారు అవసరం. మీరు ఒక మార్గదర్శక బ్యాచ్. అనురాగ్ విశ్వవిద్యాలయం యొక్క మొట్టమొదటి గ్రాడ్యుయేట్లు మీరు. విజయాన్ని జరుపుకోండి అన్నారు అనురాగ్ గ్రూప్ 25 సంవత్సరాల క్రితం చిన్నగా ప్రారంభమైంది. 2020లో విశ్వవిద్యాలయంగా మారింది. ప్రారంభంలో, మాకు 3 పాఠశాలలు ఉన్నాయి. ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ. కాల గమనంలో మేము నర్సింగ్, అగ్రికల్చర్, పారా మెడికల్ మరియు మెడిసిన్ వంటి ఇతర పాఠశాలలను జోడించాము. త్వరలో మరో రెండు స్కూళ్లను ప్రారంభించనున్నాం. లిబరల్ ఆర్ట్స్ (ఉదార కళలు ) అండ్ లా (లీగల్ విద్య) , అని డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రకటించారు. అనురాగ్ యూనివర్శిటీ ఛాన్సలర్ మరియు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ వ్యవస్థాపక డైరెక్టర్ ప్రొఫెసర్ యుఎమ్ దేశాయ్ విద్యార్థులకు వినూత్న ఆలోచనల గురించి ఆలోచించే ధైర్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఆ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి కళాశాల మిమ్మల్ని తగినంతగా తర్ఫీదు నిచ్చింది . మీరు చేసే ప్రతి పనిలో నైతికంగా ఉండండి. బలమైన నైతిక విలువలను కలిగి ఉండండి. వాతావరణ మార్పు అనేది ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు. ఇది మానవ నిర్మిత విపత్తు. ఈ సమస్య పరిష్కారానికి మీవంతు సహకారం అందించండి' అని విద్యార్థులకు సూచించారు అనురాగ్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ అర్చనా మంత్రి ప్రారంభోపన్యాసం చేస్తూ యూనివర్శిటీ శరవేగంగా పురోగమిస్తోందని, వివిధ ర్యాంకుల్లో ఎదుగుతోందని, కొత్త ప్రమాణాలు, బెంచ్‌మార్క్‌లను ఏర్పాటు చేసుకుంటోందని అన్నారు. ఆమె కొన్ని మైలురాయి విజయాలను జాబితా ఈ సందర్భంగా పంచుకున్నారు 2020-2022, 2021-23, అండర్ గ్రాడ్యుయేట్ 2020-2024 సంవత్సరాల విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందించబడ్డాయి. తెల్లటి కుర్తా పైజామా, సల్వార్ కమీజ్, ధోతి, చీర ధరించిన విద్యార్థులు పర్యావరణ అనుకూలమైన కలంకారీ అంగవస్త్రం ధరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు. సాంప్రదాయ ధోతీలో పలువురు అబ్బాయిలు కనిపించారు. అప్పుడే పెళ్లి చేసుకున్న ఫర్హానా, బి. ఫార్మసీ విద్యార్థిని, ఆమె కాన్వొకేషన్ సర్టిఫికేట్ అందుకున్న వారిలో ఉన్నారు. ఈ వేడుక ఒక రోజంతా అంగరంగ వైభవంగా జరిగింది. కాన్వొకేషన్ సర్టిఫికెట్లను బ్యాచ్ల వారీగా అందించారు. ఏ ఇతర స్ట్రీమ్‌లతో పిలిచినా పోలిస్తే కంప్యూటర్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారికి ముందుగా సర్టిఫికేట్లను అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులు ఎస్.నీలిమ సిఇఒ, డా.బాలాజీ ఉట్ల-రిజిస్ట్రార్, ప్రొఫెసర్.ఎం.ముత్తా రెడ్డి-పరీక్షల డీన్, డీన్‌లు, డైరెక్టర్‌లు విభాగాల అధిపతులు ఉన్నారు.

### అక్రమ నిర్మాణాలపై

# చర్యలు తథ్యం

**మొదటి పేజీ తరువాయి :**పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో జడ్సీ ఉపేందర్రెడ్డి శనివారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారి విస్తరణ భూసేకరణ జంక్షన్ల సుందరీకరణ భవన నిర్మాణ అనుమతుల అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జడ్ సి మాట్లాడుతూ ఐటీ పరిశ్రమలకు వేదికంగా ఉన్న జోన్లో నానాటికీ వాహనాల వినియోగం పెరుగుతున్నందున అందుకు అనుగుణంగా రహదారుల విస్తరణను ప్రాధాన్యతగా చేపట్టాలన్నారు. ఇందుకోసం భూసేకరణను వేగవంతం చేయాలని, ప్రభుత్వం కల్పించిన టీడీఆర్ వెసులుబాటును యజమానులకు వివరించాలని జడ్సీ ఉపేందర్రెడ్డి పేర్కొన్నారు. భవన నిర్మాణ అనుమతులను సకాలంలో అందించేలా చర్యలు చేపట్టాలని, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. జోన్లోని పలు ప్రాంతాల సుందరీకరణను వేగవంతం చేయాలని , ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీ మల్లిఖార్జున్, ఏసీపీ సురేందర్రెడ్డి, ఇతర ఏసీపీలు, న్యాక్ ఇంజినీర్లు ,ఏసీపీలు పాల్గొన్నారు.

### యూనివర్సిటీల వీసీల్లో 50శాతం పోస్టులను

# బీసీలకు ఇవ్వాలి



**మొదటి పేజీ తరువాయి :** అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు పెద్ద ఎత్తున ఖాళీలు ఉన్నాయని, వాటిని వెంటనే భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సం. 100 బిసి గురుకుల పాఠశాలలు, 50 ఇంజనీరింగ్ కాలేజీలు, రెండు యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలన్నారు. కాలేజీ కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజులు ఇవ్వాలన్నారు. అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచిన బీసీలకు కొత్త పథకం లేదని ఆవేదన చెందారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీలకు అధిక శాతం నామినేటెడ్ పోస్టు ఇవ్వాలని కోరారు. మెడికల్ సీట్లలో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. పిసిసి అధ్యక్ష పదవి సైతం బీసీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే బీసీలు ఎదురు తిరగాలని పిలువునిచ్చారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా బీసీ బంధువులు నిర్వహించి, రాజకీయ నాయకుల భరతం పడతామని ఆర్. కృాఎష్ణయ్య హెచ్చరించారు. ఈ సమావేశంలో నీల వెంకటేష్, గరిగే మల్లేష్, కోట్ల శ్రీనివాస్, రాజ్ కుమార్, మోడీ రామ్ దేవ్, శివ, జి.అనంతయ్య, సి.రాజేందర్ పాల్గొన్నారు.

### వల్లబ్‌నగర్‌లో ఉన్న సబ్ రిజిస్ట్రార్

# కార్యాలయాన్ని ఆల్వాల్‌కు మార్చాలి

### దండుగుల ఆధ్వర్యంలో ఎంపి ఈటలకు వినతి పత్రం



ఆల్వాల్, మేజర్ న్యూస్ : వల్లబ్ నగర్ లో ఉన్న సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ను ఆల్వాల్ ప్రాంత ప్రజలకు అందుబాటుకో ఉండేందుకు ఆల్వాల్ కు మార్చాలంటూ ఆల్వాల్ బీజేపీ సీనియర్ నాయకులు దండుగుల వెంకటేష్ ఆధ్వర్యంలో శనివారం మల్కాజ్గిరి ఎమ్. పి. ఈటల రాజేందర్ ను కలసి వినతి పత్రం అందజేశారు. ఆల్వాల్ లో సబ్ రిజిస్టర్ కార్యాలయం లేకపోవడం వల్ల ఆస్తుల అమ్మడు, కొనుడు వ్యవహారాలు నడువుకోవాలంటే 13 కిలోమీటర్లు ఒరేయ్యానం చేయవలసి వస్తుందని, దీనితో ప్రజలకు అవస్తలే కాక సమయం వృాఎధా అవుతున్నదని, ఈ విషయం లో తమరు చొరవ చూపి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయల్ అల్వాల్లో ఏర్పాటు చేయాలని వివరించారు. ఎంపీ. శానుకూలంగా స్పందించారని, నా వంతు కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. వెంటనే సంబంధిత రెవెన్యూ మంత్రి పొంగులేటికి, రెవెన్యూ కార్యదర్శి వినతి పత్రాన్ని పంపిస్తున్నామని చెప్పారాన్నారు. ఈ కార్యక్రమం లో పి. మల్లికార్జున్ యాదవ్, సుజాత, పద్మిని, పార్వతాలు, గొల్ల ఆనంద్, అజిత్ సాయి, ప్రదీప్, నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారుల యాక్ట్ - 2014ను అమలు చేయాలి



## హాకర్స్ జేఏసీ జాతీయ అధ్యక్షులు ధర్మేంద్ర కుమార్ డిమాండ్

హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణలోని ఆరు లక్షల మంది వీధి వ్యాపారులకు వెండింగ్ లైసెన్స్, ఇఎస్ఐ, పిఎఫ్, మాన్ ధన్ నగదు బదిలీ చేయాలని హాకర్స్ జేఏసీ జాతీయ అధ్యక్షులు ధర్మేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సౌత్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కదన్, తెలంగాణ హకార్స్ జేఏసీ, స్టేట్ వెండర్స్, హకర్స్ యూనియన్ అధ్యక్షులు ఎస్.వెంకట మోహన్ తదితరులతో కలసి ఆయన మాట్లాడుతూ వీధి వ్యాపారులు భారత దేశంలోని అనధికారిక ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక అన్నారు. ఎస్ఎంఈలు, వినియోగదారులు ఎక్కువగా కనిపించే పట్టణాలు, కార్మికులు ఇప్పటికీ గుర్తించబడలేదన్నారు. తెలంగాణలోని అన్ని నగరాల్లో పాతకాలం నాటి దోపిడీ, వేధింపులు, తొలగింపులు, అద్దె కోరడం ఇంకా ప్రబలంగానే ఉందన్నారు. తెలంగాణలో 146 పట్టణ స్థానిక సంస్థలున్నాయని, రాష్ట్రంలో ఇప్పటి వరకు 6,08,277 వీధి వ్యాపారులను సర్వే చేయగా వందల సంఖ్యలో మాత్రమే వెండింగ్ జోన్లు ఏర్పడ్డాయన్నారు. వీధి వ్యాపారుల చట్టం - 2014 ను సక్రమంగా అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వానికి థార్ హాకర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఐదు నెలల సమయం ఇస్తున్నట్లు ప్రకటించారు. వీధి వ్యాపారుల చట్టాన్ని అమలు చేస్తే హాకర్స్ ఉమ్మడి చర్య తెలంగాణ ప్రభుత్వం విఫలమైతే కమిటీ నవంబర్ 29 న వీధుల్లో కవాతు చేస్తుందన్నారు. వీధి వ్యాపారులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్‌లను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కిసాన్ మాన్ ధన్‌కు అనుగుణంగా వీధి వ్యాపారులందరికీ శ్రామిక్ మాన్ ధన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు 28 కోట్ల మంది రైతులు ఒక్కొక్కరికి 2000 చొప్పున 18 వాయిదాలు అందజేయడం గమనార్హం. తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. ఎస్.వెంకట్ మోహన్ మాట్లాడుతూ వీధి వ్యాపారుల చట్టం 2014 అమలులోకి వచ్చి 10 సం.లు గడిచినా సర్వే చేయడం మొదటి పని అని, ఇప్పటికే ఉన్న వ్యాపారులందరూ పూర్తి కాలేదన్నారు. చేసిన సర్వే లోపభూయిష్టంగా ఉందని, లక్షలాది మంది వీధి వ్యాపారులను చేర్చడంలో విఫలమైందన్నారు. తెలంగాణలోని నగరాల్లో సిటి కింద ఏర్పాటైన టౌన్ వెండింగ్ కమిటీలు చట్టానికి అనుగుణంగా లేవని, ఈ టౌన్ వెండింగ్ కమిటీల్లో వీధి వ్యాపారుల ప్రతినిధులను ప్రభుత్వం ఏకపక్షంగా నామినేట్ చేసిందని అన్నారు. ప్రభుత్వం తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. చట్టంలో పేర్కొన్న విధంగా టీవీసీలో వీధి వ్యాపారుల ప్రతినిధిని ఎన్నుకోవాలన్నారు. బెంగుళూరులో ఉన్న సౌత్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కదషన్ సర్వే తర్వాత వెండింగ్ సర్టిఫికేట్(సిఓసి)ని వెంటనే జారీ చేయాల్సి ఉందని ఆరోపించారు. సర్వే చేసిన చాలా మంది వీధి వ్యాపారులు ఇప్పటికీ వెండింగ్ సర్టిఫికేట్ కోసం వేచి ఉన్నారని, అయితే సర్వే సంవత్సరాల క్రితం జరిగిందన్నారు. టౌన్ వెండింగ్ కమిటీ ఆఫీస్ సెక్రటరీగా మన్సూర్ రజాక్, జాతీయ కో-ఆర్డినేటర్ గా మంజూగోయల్, ఢిల్లీ కో-ఆర్డినేటర్ గా నితేష్ దాస్ లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు డి.శివరాజు, వి.శ్రీశైలం, కార్యదర్శి ఆర్.అనిల్ కుమార్, సి.కేశవ్ పాల్గొన్నారు.

# పింకిరెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్‌లో 'క్యూబిక్' స్టోర్ ప్రారంభం

## - సందడి చేసిన సినీ నటి శోభితా ధూళిపాళ



హైదరాబాద్, మేజర్ న్యూస్ : సంప్రదాయం, ఆధునికతకు పేరుగాంచిన సరికొత్త వస్త్ర ప్రపంచం 'క్యూబిక్' స్టోర్ ను హైదరాబాద్‌లోని బంజారా హిల్స్ లో ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ పారిశ్రామిక వేత్త పింకీ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంప్రదాయం, ఆధునికతకు ఈ స్టోర్ అద్దం పడుతుందన్నారు. నాణ్యమైన వస్త్రాలను, సరసమైన ధరలకు వినియోగదారులకు అందించాలని కోరారు.

ఈ సందర్భంగా క్యూబిక్ యజమాని గురీందర్ సింగ్ మాట్లాడుతూ లగ్జరీ, స్టైల్ కు క్యూబిక్ పెట్టింది పేరన్నారు. ఇది రెండో స్టోర్ అన్నారు. 2011లో బృందా సచ్‌దేవ్ తో కలిసి ప్రారంభించామన్నారు. ఈ స్టోర్ 32 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉందన్నారు. రెండు అంతస్తుల్లో ఉన్న ఈ స్టోర్ డిజైన్, విలాసవంతమైన ఇంటీరియర్స్, అధునాతన వాతావరణంతో బ్రాండ్ సారాంశాన్ని కళ్లకు కడుతుందని తెలిపారు.

సందడి చేసిన సినీ నటి శోభితా ధూళిపాళ

క్యూబిక్ స్టోర్ ఓపెనింగ్ కు సినీ నటి శోభితా ధూళిపాళ విచ్చేశారు. స్టోర్ అంతా కలియ తిరిగారు. ప్రతి కౌంటర్ వద్దకు వెళ్లి పరిశీలించారు. డిజైన్స్ అడిగి తెలుసుకున్నారు. అభిమానులతో



సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ స్టోర్ ఓపెనింగ్ కు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇందులో ఉన్న వస్త్రాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. రిచ్ లుక్ కోరుకునే వారికి ఇది సరైన ఎంపిక అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నిర్మాత ఎలాహె హిప్టూలా, ప్రముఖ వ్యాపారవేత్త సుధా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్‌భవన్‌లో 'రామచిలుక' !



ముషీరాబాద్/రవీంద్ర భారతి, మేజర్‌న్యూస్ : రామచిలుక -అనువాద కథలు సంపుటి మలయాళ మూలం-పీఎస్ శ్రీధరన్ పిళ్ళై తెలుగు సేత-ఎల్ ఆర్ స్వామి ఆవిష్కరణ సభ తెలంగాణ గవర్నర్ కార్యాలయంలో -రాజ్‌భవన్‌లో నేడు ఆదివారం జూన్30 న 11గం.లకు నిర్వహిస్తున్నారు.సీపీ రాధాక్రిష్ణన్ (తెలంగాణ,జార్ఖండ్ గవర్నర్), పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, పీఎస్ శ్రీధర్ పిళ్ళై రచయిత, గోవాగవర్నర్, కవి కే.శివారెడ్డి, ఎన్.రామచందర్‌రావు, ఎల్‌ఆర్ స్వామి, డా.రూప్‌కుమార్ డబ్బీకర్, గుడిపాటి వెంకటేశ్వర్లు అతిథులుగా హాజరవుతున్నారు. ఈమేరకు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు.

## నేడు 'నీ స్నేహం కోసం' కథానికల సంపుటి ఆవిష్కరణ..




ముషీరాబాద్/ రవీంద్రభారతి, మేజర్ న్యూస్ : నేడు ఆదివారం జూన్ 30 ఉదయం 10గం.నుండి 1గం. వరకు తంగెళ్ళపల్లి కనకాచారి రాసిన కథల పుస్తకం 'నీ స్నేహం కోసం'ఆవిష్కరణ సభను కామన్ డయాస్ అధ్వర్యంలో ఆవిష్కరిస్తున్నారు. ఈమేరకు సంస్థ ప్రధానకార్యదర్శి తంగెళ్ళపల్లి రమాదేవి ఓ ప్రకటనలో తెలిపారు ఇది తంగెళ్ళపల్లి వెలువరిస్తున్న 9వ పుస్తకమని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన 12మంది ప్రతిభావంతులకు తెలంగాణ గ్రంథాలయ ఉద్యమనేత , సాహితీకారుడు శ్రీవట్టికోట ఆళ్వారు స్వామి స్మారక ప్రతిభాపురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా డా.కేవీరమణాచారి, హైమవతిభీమన్న భీమన్నసాహితీనిధి అధ్యక్షురాలు, సాహితీకారులు శైలజామిత్ర,డా.పి.లలితవాణి,జయసూర్య అతిథులుగా హాజరవుతారి, తెలంగాణ తల్లి రూపశిల్పి బీవీఆర్ చారి సభకు అధ్యక్షత వహిస్తారని రమాదేవి తెలిపారు. తె లంగాణ భాషా సాంస్కృతిక శాఖ, రవ్వలకొండ విశ్వబ్రాహ్మణవేదికతో కలసి కామన్‌డయాస్ ఈ పుస్తకావిష్కరణవేడుక నిర్వహించనుంది.

# గ్రంథాలయాలకు 'దేవర'కొండ 'సుబ్బలక్ష్మి'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః మాధవరం సుబ్బలక్ష్మి గ్రేడ్ -1 లైబ్రేరియన్. చిక్కడపల్లి సీసీఎల్‌లో సేవలు అందిస్తున్నారు. తల్లిదండ్రులు -అసీసమ్మ, దేవసహాయం(ఎంబీబీయస్ చిల్డ్రన్ స్పెషలిస్ట్).స్వస్థలం దేవరకొండ. బీఏ , బీఎస్‌డబ్ల్యూ, బ్యాచులర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్, బీటీహెచ్(బ్యాచులర్ ఆఫ్‌థియోలజీ) సుబ్బలక్ష్మి విద్యార్హతలు. 1994 గ్రేడ్ 3 లైబ్రేరియన్‌గా మోతె మండలం, నల్గొండ జిల్లాలో తొలిసారి బాధ్యతలు స్వీకరించారు.12యేళ్ళుసేవలు అందించిన అనంతరం చారిత్రాత్మక సూర్యాపేట గ్రంథాలయంలో గ్రేడ్3లైబ్రేరియన్ గా ఉంటూ గ్రేడ్1 స్థాయి ఉద్యోగబాధ్యతలు నిర్వహించారు. 2015-2023 వరకు సూర్యాపేట లైబ్రరీలో సేవలు అందించారు. లైబ్రరీ నూతన భవన నిర్మాణానికి విశేష కృషిచేయడమే గాక, తన వంతు దాతృత్వాన్ని కూడా అందించారు. 2015-2018వరకు పెన్‌పహాడ్‌లో, దేవరకొండలో 2018-2021 వరకు గ్రేడ్ 2 లైబ్రేరియన్‌గా సేవలు అందించారు. 2021నుండి హైదరాబాద్ సిటీసెంట్రల్ లైబ్రరీలో గ్రేడ్ 1 లైబ్రేరియన్‌గా పదోన్నతిపై బాధ్యతలు స్వీకరించారు మాధవరం సుబ్బలక్ష్మి. సూర్యాపేటలో పనిచేసేటప్పుడు రెండంతస్థుల లైబ్రరీ నూతన భవన నిర్మాణానికి, నల్గొండలో ఆళ్వారుస్వామి విగ్రహ స్థాపనకు కృషిచేసారు. దేవరకొండలో లైబ్రరీకి 500గజాల స్థలాన్ని సంపాదించడంలో కలెక్టర్‌తో ముఖాముఖి చర్చలు జరిపి సాధించారు. మల్లేపల్లి గ్రంథాలయానికి సైతం స్థలాన్ని సేకరించి అందించారు. 2015లో నల్గొండ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా గ్రంథాలయ సంస్థలో విశేష సేవలు అందించినందుకు గాను ఉత్తమ లైబ్రేరియన్‌గా అవార్డును,ప్రశంసలను అందుకున్నారు. దైవ భక్తి ఎక్కువ ఉన్న మాధవరం సుబ్బలక్ష్మి తన అభివృద్ధికి దైవకృపే కారణమని ప్రగాఢంగా విశ్వశిస్తారు. తండ్రి వైద్యుడు. సమాజసేవకుడు. పేదలకు , బాలలకు తన వైద్యసేవలను అందించారు. క్రిస్టియన్ కమ్యూనిటీ తరఫున వైద్యసేవలను అందించారు. అదే స్ఫూర్తితో మాధవరం సుబ్బలక్ష్మి సమాజసేవలో బ్యాచులర్ డిగ్రీ , థియోలజీలో బ్యాచులర్ డిగ్రీ సాధించి గ్రంథాలయ వ్యవస్థ సమాజసేవలో భాగంగా భావించి తీవ్రమైన పోటీలో కూడా ప్రతిభ చూపి లైబ్రేరియన్ గా నాడు ఈ వ్యవస్థలోకి అడుగిడారు. నేషినల్ రూరల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో నడిచే గ్రంథాలయాన్ని చూసి ఆకర్షింపడి ఈ వ్యవస్థలోకి వచ్చిన్నట్లు ఆమె పేర్కొన్నారు. లైబ్రేరియన్‌కాకుంటే లాయర్‌గా తాను తయారయ్యేదానినని ఆమె పేర్కొన్నారు. మరో రెండేళ్ళ లైబ్రరీ సేవలు అనంతరం తాను పూర్తి సమాజసేవ కి అంకితమవ్వాలని సంకల్పించిన్నట్లు ఆమె తెలిపారు.నిస్వార్థ సేవ, అప్పగించిన బాధ్యతలను నూరుశాతం ప్రతిభావంతంగా నిర్వహించడం, లైబ్రరీ వ్యవస్థలో సంస్కరణలకై నిరంతరం తపించే మాధవరం సుబ్బలక్ష్మి రేపు ఆదివారం శ్రీవట్టికోట ఆళ్వారుస్వామి స్మారక ప్రతిభాపురస్కారంతో పాటు కళాకౌముది బిరుదును అందుకుంటున్నారు. ఈమేరకు మాధవరం సుబ్బలక్ష్మి ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు.

**IN THE COURT OF THE M.A.C.T CUM DIST. JUDGE AT MAHABUBNAGAR**
**O.P.No. 358 of 2021**
**Between:**
Pichakuntla Krishnaiah ...Petitioner
And
Kishan Nayak N & Others ...Respondents
To,
Kishan Nayak N, S/o N.Seethya Naik, aged 37 years, occ: Driver of the Toofan bearing No.AP-21-TX-3700, R/o. H.No.18-4-24/2, Gandhinagar, Falaknuma, Bandlaguda, Charminar, Hyderabad. ...Respondent No.2

**NOTICE**

Take notice of the fact that the above O.P. filed for compensation U/s. 166 M.V.Act, 1988 against you and tow others and it is posted on 12-07-2024 for your appearance, in case you have failed to appear before this Hon'ble court on 12-07-2024 at 10:30 AM in person or through advocate, the case will be decided as expate against you.

// By order of the court//
**K.PRABHU**
**Advocate**
**D.No.1-3-126/107, Manasa Rathna Aparments, Rajendranagar, Mahabubnagar.**
**Cell: 9492814819**

# చిత్రపురి అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాం

- 136 కోట్లు లోటు బడ్జెట్‌లో ఉన్న ఈ సొసైటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి
- సకాలంలో ఎంఐజి పూర్తి చేసాం
- చిత్రపురి కాలనీ మొత్తం బడ్జెట్ వర్త్ 750 కోట్లు, ఎలా 3000 కోట్లు అవినీతి జరిగింది? ఆరోపణపై చర్చకు సిద్ధమా ?
- తెలుగు సినీ వర్కర్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, డా. ఎం. ప్రభాకర్ రెడ్డి చిత్రపురి కాలనీ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని, కమిటీ జనరల్ సెక్రటరీ పి.ఎస్.ఎన్ దొర

హైదరాబాద్, మేజర్ న్యూస్; చిత్రపురి అభివృాఎద్ధికి కమిటీ ఆద్వర్యం లో శక్తీ వంచన లేకుండా కృాఎషి చేస్తున్నామని తెలుగు సినీ వర్కర్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, డా. ఎం. ప్రభాకర్ రెడ్డి చిత్రపురి కాలనీ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని అన్నారు. కమిటీ జనరల్ సెక్రటరీ పి.ఎస్.ఎన్ దొర, కమిటీ ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ యాదవ్(వెంకట్ యాదవ్), కమిటీ సభ్యులు బి.రఘు, రామకృాఎష్ణ రావు, అలహరి తదితరులతో ఏర్పాటు జేసినా మీడియా సమావేశం లో సొసైటీ ఏర్పడిన నటి నుండి నేటి వరకు పరిస్థితులు అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని వివరించారు. కావాలనే తనపై అవినీతి ఆరోపణలు చేశారని, నిజం నిరూపించడానికి బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. త్వరలో రాష్ట్ర మంత్రిని కూడా కలిసి విషయమంతా వివరించి తమ పై అభియోగాలు చేసిన వారిని, తమని ఒకే వేదికపైకి తెస్తే చర్చకు సిద్ధం గా ఉన్నామని తెలియజేస్తామన్నారు. నాపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నాపై కేసులు బనాయించి జైలుకు పంపించారని, దీంతో సినీ కార్మికుల గృాఎహ నిర్మాణాలు నిలిచిపోయాయని మిగతా సినీ కార్మికుల మ ఆటంకం ఏర్పడుతుందని వారి శ్రేయస్సు కొరకు ఎంతటికైనా సిద్ధమని, తాను అధ్యక్షులుగా ఉండటం ఇష్టం లేకపోతే చిత్రపురి కాలనీ అభివృాఎద్ధి చెందడానికి కమిటీ సభ్యుల నిర్ణయం మేరకు తాను అధ్యక్షుని పదవికి రాజీనామకైనా సిద్ధం మని అనిల్ కుమార్ ప్రకటించారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా చిత్రపురి కాలనీ నిర్మాణాలను ఎక్కడ ఆపలేదని, చిత్రపురి కాలనీ సభ్యులకు తప్ప బయట వ్యక్తులకు ఎక్కడ ఇళ్ల కేటాయింపు జరగలేదన్నారు. త్వరలో జనరల్ బాడీ మీటింగ్ సమావేశం ఏర్పాటు చేస్తామని, జనరల్ బాడీ మీటింగ్ సమావేశం ఏర్పాటు చేయను చేస్తానని నాపై అభియోగాలు చేసిన వారు ఎవరైనా అక్కడ సమాధానం చెబుతానన్నారు. తనపై వచ్చినవన్నీ అసత్య ఆరోపణలేనని, కోర్టులో నేను నిర్దోషిగా వైట్ పేపర్ల బయటపడతానని పేర్కొన్నారు. కొందరు కావాల్సి కొని తనపై నిందలు మోపుతున్నారని, అవసరమైతే వారితో చర్చలకు సిద్ధమన్నారు. చిత్రపురి కాలనీ మొత్తం బడ్జెట్ వర్త్ 750 కోట్లు కాగా అవినీతి 3000 కోట్లు జరిగిందని చేస్తున్న ఆరోపణలో అర్థం లేదనన్నారు. ఈ విషమై చర్చకు సిద్ధమా అని సవాల్ చేసారు.నాటి నుంచి నేటివరకు తెలుగు సినీ వర్కర్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, డా. ఎం. ప్రభాకర్ రెడ్డి చిత్రపురి కాలనీ గురించి క్లుప్తంగా అనిల్ కుమార్ వల్లభనేని వివరిస్తూ.... 1994 సం. లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి తో డా.ప్రభాకర్ రెడ్డి కి ఉన్న చనువు, పరిచయం తో 67.16 గుంటలు స్థలం ను జిఓ ఎంఎస్ -658 ద్వారా ల్యాండ్ సినీ కార్మికులకు కేటాయించడం జరిగినది. అప్పటి మార్కెట్ వాల్యూ ప్రకారం విడతలు వారీగా డబ్బులు ప్రభుత్వానికి సొసైటీ చెల్లించి ల్యాండ్ తీసుకోవడం జరిగినది. 1994 లో ఆలోట్మెంట్ అయిన ల్యాండ్ ను 2000 వరకు సొసైటీ ఆర్థిక వనరులు బట్టి తీసున్నారు. 1994 నుండి 2000 వరకు ఈ ల్యాండ్ పై హెరిటేజ్ రాక్ సొసైటీ వారు కేసులు వేయగా ఆ కేసులు 2000 లో చిత్రపురి కాలనీ కు అనుకూలంగా రావడం జరిగింది. 2001 నుండి ఆ ల్యాండ్ అన్యాకృాఎతం కాకుండా అప్పటి నాయకులు, అప్పటి కమిటీ సభ్యులు సర్వే చేపించి, ల్యాండ్ ను నిలబెట్టారు. 2004 లో సొసైటీ మనుగడ కొరకు 20 కోట్లు డిహెచ్ఎఫ్ఎల్ ఫైనాన్స్ ద్వారా తీసుకొని సొసైటీ ముందుకు వెళ్లారు . 2002 నుండి 2006 వరకు పర్మిషన్ లు తీసుకొని వచ్చి 2006 లో ఐవిఆర్సిఎల్ కి కాంట్రాక్టర్ గా అగ్రిమెంట్ చేసారు. అప్పటినుండి ఈ పెద్ద పెద్ద కొండలను చదును చేయడానికి సుమారు 60 కోట్ల రూపాయలు వెచ్చించి ఫ్లాట్స్ కట్టడానికి అనుకూలంగా మార్చారు. ఈ ప్రక్రియ 3 సంవత్సరాలు పాటు జరిగినట్టు తెలుస్తుంది. ఆ తరువాత సభ్యులు దగ్గర నుండి ఇంటి కొరకు డబ్బులు వసూలు చేస్తూ, సభ్యులకు సరియైన సమయంలో ముందుగా ఎల్ఐజి -1688, ఈడబ్ల్యుఎస్ -224 ఫ్లాట్స్ కంప్లీట్ చేయాలని సంకల్పించి 2009 లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య చేతుల మీదగా సొసైటీ భూమి పూజ చేసారు. అప్పుడు కూడా సభ్యులు సరియైన సమయంలో డబ్బులు కట్టలేక పోతే



ఎస్బిఐ బ్యాంకు నుండి ఇప్పటివరకు 170 కోట్లు లోన్ తీసుకొని సొసైటీ వడ్డీ రూపంలో 65 కోట్లు కట్టారు. ప్రాజెక్ట్ మొదలు అయిన తరువాత 5 గురు ఆలోట్మెంట్ కమిటీ సభ్యులు సమక్షంలో ఫ్లాట్స్ ఆలోట్మెంట్ కమిటీ వేశారు. 2015 లో 4213 ఫ్లాట్స్ గాను 4813 ఫ్లాట్స్ మార్పులు తో కలువుకొని ఆలోట్మెంట్ కమిటీ వారిచే 6 సార్లు, 2017 లో ఒకసారి,2022 లో ఒకసారి కమిటీ మీటింగ్ లో చర్చించి, జనరల్ బాడీ మీటింగ్ లో ఆమోదం పొందిన తరువాత ఆలోట్మెంట్ మార్పులు చేసారు. సొసైటీ కి అసలు కష్టాలు 2015 నుండి రావడం జరిగినది. ఐవిఆర్సిఎల్ కంపెనీ దేశవ్యాప్తంగా దివాలా తీయడంతో అడ్వాన్స్ ల రూపంలో ఎక్కువగా వారికి వెళ్లడంతో వర్క్ ఆగిపోయి, మిగిలిన ఎంఐజి 1176 ఫ్లాట్స్, హెచ్ఐజి డుప్లెక్స్, రో హౌస్ యొక్క వర్క్ సందిగ్ధంలో పడింది. ఒకపక్క సొసైటీ తీసుకున్న బ్యాంకు లోన్లు కట్టలేక, 2019 లో బ్యాంకు వారు సొసైటీ ను గా ప్రకటించడం జరిగింది. ఆ తరువాత సభ్యులు ఒత్తిడి మేరకు 2020 డిసెంబర్ 10 వ తేదీన తాము బాధ్యత తీసుకున్నామన్నారు. ఆరోజుకి 4810 మంది సభ్యులతో అప్పగించారు. 136 కోట్లు లోటు బడ్జెట్ తో అప్పగించారు. 2021 ప్రభుత్వ పెద్దలను, సినీ పెద్దలను కలిసినా ఎవ్వరు స్పందించలేదు. జనరల్ బాడీ పెట్టి అడగడం జరిగింది.ఆ సమయం లో సభ్యులనుంచి నలభై కోట్ల రూపాయలు రావాల్సి ఉంది. వ్యవస్థలో 4810 సభ్యులుంటే ఇప్పుడు 4600 మంది సభ్యులున్నారు, కొందరికి రిటన్ కూడా చేసాము.కొత్తగా ఎలాట్మెంట్ కాలేదు, గతం లో 51 ఎంక్వైరీ వేసి సినిమా వాలు కానీ వారిని తీసేయాలన్నారు. ఎలాట్మెంట్ చేసిన వారి వివరాలు యూనియన్లను అడిగాము. స్పందించని వారిని తొలగించడం జరిగింది. సొసైటీ లో సభ్యుత్వానికి కారణాలు ఉంటాయి. సొసైటీ సభ్యులుగా ఉంటే డీకేరేషన్ ఉంటుంది. 25 శాతం కట్టిన తర్వాత మిగిలినది 36 నెలల్లో కట్టాలి. సరైన సమయం లో కట్టలేని వారికీ నోటీసులు ఇచ్చి తొలగించారు.తొలగించిన వారందర్ని చేరదీసి వీలందరితో కేసు లు పెట్టిస్తున్నారు. కొత్తగా వెయిటింగ్ లిస్ట్ లో వున్నవారికి ఫోన్ లు చేసి కేసు పెడితే ఫ్లాట్ వస్తుందని అవుహాలు కపిస్తున్నారు.కోఆపరేటివ్ అధికారులు అన్ని రకాల ఎంక్వైరీ చేసి ఇస్తారు. తప్పుడు సమాచారం తో సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చెయ్యడం తో అన్ని విషయాలతో మీడియా సమావేశం ద్వారా అందరికి తెలియజేస్తున్నాం.అక్రమ రిజిస్ట్రేషన్స్ చెయ్యలేదు. సినిమా కానీ వారిని తీసేసి సినిమా వాళ్లకు ఇచ్చాము. గత మూడేళ్లగా అధ్యక్షునిగా, అంతకు ముందు సభ్యునిగా అందరికి అందుబాటులో ఉంటే ఎవ్వరికీ ఏ అవసరం వున్నా నేను స్పందించడం తోనే న పేరు పైకి తేతున్నారు,కోర్ట్ తీర్పుకు కట్టుబడి వుంటు. పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరిస్తాను.అన్ని పర్మిషన్లు వస్తే ట్విన్ టవర్స్ కట్టి అన్ని సమస్యలకు పరిష్కారం చూపుదాం అనుకుంటే ఆటంకాలు సృాఎష్టిస్తున్నారు.సభ్యుల పిల్లలకోసం తక్కువ డబ్బుతో విద్యనందించాలని చిత్రపురి పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసి కమిటీ ద్వారా నడిపిస్తుంటే అడ్డంకులు సృాఎష్టిస్తున్నారు. సినీ వర్కర్స్ కి మేలు చేసే విధంగా నిర్మాత దగ్గుబాటి సురేష్ బాబు విజ్ఞాన్ జ్యోతి ద్వారా స్కూల్ ని కలువుకొని తక్కువ ఫీజు తోం నాణ్యమైన విద్యను అందించడానికి ముందుకు వస్తే పలువురు అడ్డుపడటం బాధిస్తుందని అనిల్ కుమార్ వల్లభనేని ఆవేదన వ్యక్తం చేసారు.

## నిరుపేద విద్యార్థులకు అండగా శ్రీ సాయి నలంద స్కూల్ చైర్మన్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : హస్తినాపురం డివిజన్ నందనవనంలో శ్రీ సాయి నలందా స్కూల్ కరస్పాండెంట్ అవుసల సరిత శ్రీనివాస్ 25వ వివాహ మహోత్సవ దినం సందర్భంగా మీకోసం మేమున్నాము ఫౌండేషన్ చైర్మన్, కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ 50వ జన్మదిన సందర్భంగా ఆయనని సన్మానించి అభినందనలు తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్యార్థులకు విద్యాబోధ గత కొద్ది సంవత్సరాలుగా చేస్తున్నందుకు నిరుపేద కుటుంబాలను ఆదుకుంటున్నందుకు వారికి కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం అర్చకులు అనిల్ శాస్త్రి , జాల శివకుమార్ యాదవ్, వారిగంటి గిరి యాదవ్, పల్లెటి జంగయ్య ఇతరులు పాల్గొన్నారు. పాఠశాల యజమాని శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన సతీమణి సరిత శ్రీనివాస్ తెలియపరచడం జరిగినది.

## మ్యాక్స్ ఫ్యాషన్‌లో అదిరిపోయే మాన్యా సేల్ ప్రారంభం

### అండర్ రూ.399 లోపే అద్భుతమైన కలెక్షన్లు....అన్ని మ్యాక్స్ షోరూమ్స్‌లో అందుబాటులోకి వచ్చింది




మాదాపూర్,మేజర్ న్యూస్ : మ్యాక్స్ ఫ్యాషన్ అదిరిపోయే మాన్యా సెల్ ప్రారంభించింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫ్యాషన్ ప్రియుల కోసం మ్యాక్స్ మాన్యా సెల్ రూ. 399 లోపే అందరికీ అందుబాటులోకి వచ్చింది. మరెక్కడా లేని విధంగా ఫ్యాషన్ ప్రయాణాన్ని, అద్భుతమైన ఆఫర్ లను మీకోసం అందిస్తుంది. మ్యాక్స్ మాన్యా సెల్ రూ.399 కంటే తక్కువ ధరకే అన్ని మ్యాక్స్ షోరూమ్స్ లో అందుబాటులో ఉంటుంది. ఈ మేరకు మ్యాక్స్ తన ఫ్యాషన్ ప్రియులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. స్టైలిస్ట్ ఫ్యాషన్ ను ఎంతగానో ఇష్టపడేవారు ఈ మ్యాక్స్ మాన్యా సెల్ ఆఫర్స్ తో థ్రిల్ను అనుభవించండి. మీరు ఈరోజు నుంచే మ్యాక్స్ ఫ్యాషన్స్ లో రూ.399 లోపే లభించే అద్భుతమైన కలెక్షన్లను మిస్ అవ్వకండి. మ్యాక్స్ ఫ్యాషన్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దేశవ్యాప్తంగా మ్యాక్స్ ప్రవేశపెట్టే ఉత్పత్తులకు, బ్రాండెడ్ క్లాతింగ్ కు డిమాండ్ మాములుగా ఉండదు. అందుకే మ్యాక్స్ సంస్థ తన వినియోగదారులు, ఫ్యాషన్ ప్రియులకోసం ఇప్పుడు అతి తక్కువ ధరలో అదిరిపోయే కలెక్షన్లు మీ ముందుకు తెచ్చింది. మీరు ఈరోజే మ్యాక్స్ ఫ్యాషన్ స్టోర్స్ ను సందర్శించి, మాన్యా సెల్ అందుబాటులో ఉన్న స్టైలిష్ కలెక్షన్లను మీ ఇంటికిమ్యాక్స్ తీసుకుని వెళ్లండి. ఇప్పుడే త్వరపడండి.

## శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమీషనర్ గా నూతనంగా భాధ్యతలు చేపట్టిన ఉపేందర్ రెడ్డి ని శనివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్ గుడా, గౌలిదొడ్డి, కేశవ నగర్, గోపనపల్లీ ,నల్లగండ్ల హుడా కాలనీ లో భూగర్భడ్రైనేజీ,సీసీ రోడ్డు, మంచి నీళ్లు మరియు విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం ఖజాగూడ సాయి ఐశ్వర్య కాలనీ,లో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం, ప్రహరీ గోడ, కేశవ్ నగర్ కాలనీ లో స్మశాన వాటిక అభివృాఎద్ధి కృాఎషి చేయాలని కోరారు.ఈ మేరకు జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాధాకృాఎష్ణ యాదవ్,రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్ ,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి సీనియర్ నాయకులు నర్సింగ్ నాయక్, శేఖర్, రాజు, శ్రీను, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



చందానగర్,మేజర్ న్యూస్ : సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి అన్నారు.డివిజన్ పరిధిలోని సురక్ష ఎంక్లేవ్ లో 20 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను సంబంధిత అధికారులతో కలిసి కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చందానగర్ డివిజన్ ప్రతి కాలనీలో సమస్యలను తన దృాఎష్టికి తీసుకురావాలని స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీతో కలిసి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు..ప్రజలకు, కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్‌పై వేధింపులకు నిరసనగా బిజెపి రాష్ట్ర కార్యాలయం ముట్టడి

- ఆప్ ఎదుగుదలని ఓర్వలేని బిజెపికి బుద్ధి చెబుతాం
- అరవింద్ కేజ్రీవాల్ అంటే ప్రధాని మోదీకి భయం
- రాజకీయ ప్రతీకారానికి అన్ని కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్న బీజేపీ
- ముట్టడిని అడ్డుకున్న పోలీసులు, తోపులాట, అరెస్టులు
- ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అరెస్ట్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :దేశంలో తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదుగుతూ.. ప్రధాని మోదీ నియంతృత్వంపై అవిశ్రాంత యుద్ధం చేస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పై రాజకీయ ప్రతీకారం తీర్చుకోవడానికి బీజేపీ అన్ని కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ జైళ్లకు పంపుతుందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ మండిపడ్డారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఈడీ అరెస్ట్ చేసి జైలుకు పంపగా, ట్రయల్ కోర్ట్ నుండి జూన్ 20 న బెయిల్ లభించిందని చెప్పారు. మరుసటి రోజు సిబిఐ అరెస్ట్ చేయడం, బెయిల్ కు వ్యతరేకంగా ఈడీ సుప్రీం కోర్ట్ నుండి స్టే తీసుకురావడం అన్ని చూస్తే, అరవింద్ కేజ్రీవాల్ జైలు నుండి బయటికి రాకుండా చూసేందుకు చేస్తున్న ప్రయత్నాలు సిగ్గుచేటని ధ్వజమెత్తారు. బీజేపీ ఈడి, సిబిఐ లను ఎంత దుర్వినియోగం చేస్తుందో దేశ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అరవింద్ కేజ్రీవాల్ అంటే ప్రధాని మోదీకి భయం పట్టుకుందని అయన తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను సీబీఐ అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ దేశవ్యాప్త ఆందోళనల్లో భాగంగా ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ నాంపల్లిలోనీ బిజెపి రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించింది. ఆప్ శ్రేణులు ప్లకార్డులు, ఆప్ జండాలు చేతబూని, బీజేపీ, మోదీ కి వ్యతరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ మెరుపు వేగంతో దూసుకొచ్చి బారికేడ్ లను తోసె ప్రయత్నం చేయగా, పోలీసులు అడ్డుకొనగా, తోపులాట జరిగింది. అనంతరం డాక్టర్ దిడ్డి సుధాకర్ తోసహా పలువురిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ ... లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ను దేశ ప్రజలు పూర్తి మెజారిటీ రాకుండా చేసి తిరస్కరించినా, అడ్డదారిన కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసి మళ్ళీ నిరంకుశత్వం వైపు పయనిస్తూ ప్రతిపక్ష పార్టీలను లక్ష్యంగా చేసుకొని, రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తుందని అయన ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రధాని మోదీ దుర్మార్గం, క్రూరత్వం మరియు అన్యాయంపై 'ఇండియా' కూటమి దేశవ్యాప్తంగా ఐక్య పోరాటాలు నిర్వహిస్తుందని, "కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగం ఆపండని, మోదీ "నియంతృత్వం పనిచేయదని" భారత ప్రజలు అరవింద్ కేజ్రీవాల్‌కు అండగా నిలుస్తున్నారని, అతన్ని ఎప్పటికీ జైల్లో బీజేపీ ఉంచలేదని, నిర్దోషిగా బయటకు వస్తాడని, రాజకీయంగా మోదీ కు వణుకు పుట్టిస్తాడని డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, ఎండి మజీద్, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి నర్సింగ్ యమునా గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు విజయ్ మల్లంగి, అధికార ప్రతినిధులు ఆఫస సలాం, డా. లక్ష్య నాయుడు, జావీద్ షరీఫ్, నేతలు జైసింగ్ జాదవ్, కొడంగల్ శ్రీనివాస్, శివాజీ, సలావుద్దీన్, దర్శనం రమేష్, సోము రమేష్, కుత్బుద్దీన్, సలీమ్, పవార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏసీపీ రాజేందర్ యాదవ్ పదవీ విరమణ కార్యక్రమం

## ప్రభుత్వ ఉద్యోగంలో ప్రజల మన్ననలు పొందడం కొందరికే సాధ్యం : కార్పొరేటర్లు



ఎల్బీనగర్,మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ ప్రజలు మన్ననలు పొందడం కొందరికే సాధ్యమని ఆ కోవకు చెందిన వారే ఏసీపీ రాజేందర్ యాదవ్ కూడ అని పలువురు కార్పొరేటర్లు కొనిఆడారు ఏసీపీ రాజేందర్ యాదవ్ పదవీ విరమణ కార్యక్రమం కొత్తపేట లోని సాయి గార్డెన్ లో సిటీప్లానర్ ప్రసాద్ రావు ఏసీపీ దేవేందర్ ల పర్యవేక్షణలో శనివారం ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖరరెడ్డి, వంగ మధుసుదన్ రెడ్డి, కొప్పుల నర్సింహా రెడ్డి, కళ్ళేం నావజీవన్ రెడ్డి, చింతల సురేందర్ యాదవ్లు హాజరై మాట్లాడు ఉద్యోగం లో ఎన్ని అటుపోట్లు ఉన్న ప్రజలకు సేవలందిస్తూ మన్నలు పొందడం గొప్ప విషయమని అన్నారు ఉద్యోగ విరమణ చేసినప్పటికి అందరికి అందుబాటులో ఉండాలని వారు అన్నారు అనంతరం సీపీ ప్రసాద్ రావు మాట్లాడుతూ సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన రాజేందర్ యాదవ్ ఇంతింతై వటుడింతై అన్నట్లు జిహెచ్ఎంసి లో చిరు ఉద్యోగిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి, ఉన్నతాధికారిగా పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా, వారి శేష జీవితం హాయిగా కుటుంబ సభ్యులందరి మధ్య ఆయు రారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాము. 1982లో ఎం సీ హెచ్ లో ఎన్.ఎం.ఆర్ ఉద్యోగిగా చేరిన రాజేందర్ యాదవ్, 1988లో వర్క్ ఇన్ స్పెక్టర్ గా శాశ్వత ఉద్యోగిగా పదోన్నతి పొందారు. 1999 లో డ్రాట్ మెన్ ( సివిల్ ) పదోన్నతి పొంది, 2007 లో టౌన్ ప్లానింగ్ విభాగంలో టిపిఎస్ గా బాధ్యతలను చేపట్టారు. టీపీఎస్ గా జిహెచ్ఎంసి కమిషనర్ నుంచి ఉత్తమ ఉద్యోగిగా అవార్డును అందుకున్నారని అన్నారు. ఉద్యోగుల నాయకుడిగా కూడ ఉద్యోగస్తులందరికి చేదోడు వాదోడుగా ఉంటూ మంచి పేరు సంపందించుకొన్నారని అన్నారు ఈ కార్యక్రమం లో డిప్యుటీ కమీషనర్లు టౌన్ ప్లానింగ్ సిబ్బంది, ప్లానర్స్ తదితరులు పాల్గొన్నారు.



# బిగ్ బాస్ హౌస్‌లో ఉన్న సాయి కేతన్ రావుకి జానాధారణ - ఓర్వలేక ఎల్విష్ యాదవ్ ఆరోపణలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : బిగ్ బాస్ అంటేనే కీచులాటలు, ఆ కీచులాటలే లేకపోతే బిగ్ బాస్ లో మజానే ఉండదు. ఇప్పుడు బిగ్ బాస్ ఓటీటీ త్రీ హిందీలో వస్తుంది. స్టార్ట్ అయి పట్టుమని వారం కాలేదు. అప్పుడే గేమ్ రసపట్టులోకి మారింది. సాయి కేతన్ రావు తన ఆట తీరుతో అటు హౌస్‌లోనూ, ఇటు జనాల్లోనూ ఆదరణ పొందుతున్నారు. ఇది చూసి ఓర్వలేక హౌస్ బయట సాయి కేతన్ రావుకు వ్యతిరేకంగా విమర్శలు చేస్తున్నారు.

బిగ్ బాస్ ఓటీటీ 2 విన్నర్ ఎల్విష్ యాదవ్ తన మిత్రుడు లువ్కేష్ కటారియాకు మద్దతుగా నిలిచారు. సాయి కేతన్ రావుకి వ్యతిరేకంగా బెదిరింపులకు దిగారు. ఈ ఎల్విస్ డ్రగ్స్ కేసులో అరెస్టు అయ్యారు. ఇప్పుడు బెయిల్ పై బయట ఉన్నారు. హౌస్‌లో సాయి కేతన్ రావుకి, లువ్కేష్ కటారియాతో వివాదాలు కారణంగా రావుని లక్ష్యంగా చేసుకున్నారు. ఇటీవల ఎల్విష్ యాదవ్ తన వ్లాగ్‌లో కటారియాకు మద్దతు తెలిపారు. రావు మోసపూరిత ఆట ఆడుతున్నాడని ఆరోపించారు. ఎల్విష్ యాదవ్ ఈ వ్యాఖ్యలను చాలామంది ఖండించారు. దీనిపై సాయి కేతన్ రావు మద్దతుదారులు ర్యాలీ చేశారు. సాయి కేతన్ రావు ఆటను ప్రశంసించారు. ఎల్విష్ యాదవ్ ప్రవర్తన సరైనది కాదన్నారు. ఈ వివాదం నడుమ హౌస్‌లో డైనమిక్స్ ఎలా ప్రభావితం అవుతాయో? ఒత్తిళ్ల మధ్య సాయి కేతన్ రావు తన చిత్తశుద్ధిని కొనసాగిస్తారా? అని ఆసక్తిగా చూస్తున్నారు.

# వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డితో కార్పొరేటర్ దర్పల్లి భేటీ



కర్మన్ ఘాట్ , మేజర్ న్యూస్: డ్రైనేజ్ సాఫీగా వెళ్లేందుకు వివిధ కాలనీలో ముంపును నివారించే విధంగా ఎల్బీనగర్ రింగ్ రోడ్డు నుండి సరూర్నగర్ చెరువు వరకు 1000 ఎం ఎం డయామీటర్ పైప్ లైన్ మంజూరు చేయాలని హెచ్ఎండిఏ మేనేజింగ్ డైరెక్టర్ కు వినతి పత్రాన్ని శుక్రవారం అందజేసినట్లు జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి తెలిపారు .ఎల్బీనగర్ రింగ్ రోడ్డు నుండి సరూర్ నగర్ చెరువు వరకు పైప్ లైన్ సాంక్షన్ చేయాలని కోరినట్లు పేర్కొన్నారు .లింగోజిగూడ డివిజన్ బ్యాంకు కాలనీ, నవోదయ కాలనీ, శాతవాహన కాలనీ ,కాకతీయ కాలనీ ,మైత్రి నగర్ ,సౌభాగ్య నగర్ ,అధికారి నగర్ ,ధర్మపురి కాలనీ, సాయిరాం నగర్ కాలనీ, జనప్రియ కాలనీ మరియు ఇతర కాలనీలకు 1000 డయా మీటర్ పైప్ లైన్ వేయడం వల్ల ఎలాంటి వరద ముప్పు ఉండదని వివరించినట్లు తెలిపారు .అదేవిధంగా లింగోజిగూడ డివిజన్లో డ్రైనేజ్ సమస్య పరిష్కరించడానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు.

# ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం - ఇన్స్పెక్టర్ ఉపశంకర్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్ మహంకాళి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఉపశంకర్ ఆధ్వర్యంలో ఐఎఫ్టియు ఆటో యూనియన్, సభ్యులకు రాణిగుజ్ రోడ్ వద్ద ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఆటో డ్రైవర్స్ అందరూ యూనిఫామ్ ధరించాలని స్కూల్ పిల్లలైతే డ్రైవర్ మరియు ఐదుగురు పిల్లలు ప్రయాణం చేయొచ్చు అని పెద్దవాలైతే డ్రైవర్తోపాటు ముగ్గురే ప్రయాణం చేయాలని తెలిపారు. రోడ్డు మధ్యలో , కానీ బస్ స్టాప్ వద్ద కానీ ట్రాఫిక్కు ఇబ్బంది కలిగే విధంగా ఆటోలను ఆటోలని నిలిపివేయదని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఉపశంకర్, ట్రాఫిక్ సిబ్బందులు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఎదుగుదలకు యోగ ఎంతో ముఖ్యం వైస్ చైర్మన్ సోనాలి భట్టాచార్య.




ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : సంపూర్ణ ఎదుగుదలకు యోగ ఎంతో ముఖ్యం ముఖ్యమని సహజ యోగ నేషనల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ సోనాలి భట్టాచార్య, సహజ యోగ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గౌరీ కృష్ణ లు అన్నారు. హైదరాబాద్ రియలైజేషన్ టూర్ పేరుతో సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన సహజ యోగ మహోత్సవ కార్యక్రమానికి సోనాలి భట్టాచార్య ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ ఒక వ్యక్తిగత జీవనశక్తిని విశ్వంతో అనుసంధానం చేయడానికి ఉపయోగపడే సాధనమని అన్నారు. మనలో ఏకత్వం, పూర్ణత్వం అనుభూతి చెందినప్పుడు కూడా యోగా అని అనవచ్చని తెలిపారు. యువత అంటేనే బోలెడు శక్తి అని యువత కూడా యోగాన్ని నేర్చుకుంటున్నారని తెలిపారు. ప్రపంచంలో ప్రభలంగా వ్యాప్తిస్తున్న ఆందోళన, అభద్రతాభావము, కుంగు బాటులు లాంటి సమస్యలు అయినా యోగా ద్వారా పరిష్కారం చేసుకొని ఆ సంపూర్ణ జీవితాన్ని గడుపుతున్నారని తెలిపారు. యోగ మనందరి దైనందిన జీవితంలో ఒక భాగం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ ఫేమ్ నటులు,మాజీ కోఆర్డినేటర్లు మల్లారెడ్డి, రామ్మోహన్ రావు ,సుబ్బిరెడ్డి, కమిటీ మెంబర్స్ సుప్రజ, వినోద్, ప్రమోద్, సభ్యులు సునీల్ అగర్వాల్ పాల్గొన్నారు.

# గీతమ్‌లో ఘనంగా జాతీయ గణాంక దినోత్సవం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో శనివారం 'జాతీయ గణాంకాల దినోత్సవాన్ని' ఘనంగా నిర్వహించారు.వర్చువల్ విధానంలోనిర్వహించిన ఈ కార్యక్రమంలో, కలకత్తాలోని భారత గణాంక సంస్థకు చెందిన విశ్రాంత ఆచార్యుడు ప్రొఫెసర్ టీజే రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన జాతీయ గణాంక దినోత్సవం ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, ఈ రంగానికి ప్రశాంత చంద్ర మహలనోబిస్ అందించిన సేవలను స్మరించుకున్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్చార్జి ప్రిన్సిపాల్, గణితశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం రెజా, సీనియర్ అధ్యాపకుడు ప్రొఫెసర్ బిఎం నాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గీతం గణాంక ఆచార్యులు డాక్టర్ డి మల్లికార్జునరెడ్డి, డాక్టర్ కె. అనిల్ కుమార్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ ఆన్ లైన్ వేడుకలో పాల్గొన్నారు.మహలనోబిస్ గురించి : భారతీయ శాస్త్రవేత్త, గణాంకవేత్త ప్రశాంత చంద్ర మహలనోబిస్ స్వేచ్ఛా భారతదేశం మొదటి ప్రణాళికా సంఘంలో పనిచేశారు. ఒక పెద్ద నమూనా సర్వేను రూపొందించడంలో, మహలనోబిస్ దూరాన్ని గుర్తించడంలో ఆయన ప్రసిద్ధి చెందారు.ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ని స్థాపించి ఆంత్రోపోమెట్రీ రంగానికి తనవంతు సహకారం అందించారు. గణాంక రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా పలు పురస్కారాలు, బహుమతులను అందుకున్నారు.

## మేల్కోటి పార్కులో ఉచిత షుగర్, బీపీ టెస్ట్‌ల శిబిరాన్ని ప్రారంభించిన రామన్ గౌడ్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వాసవి హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత షుగర్, బీపీ టెస్టుల శిబిరాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామన్ గౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ శిబిరంలో వాకర్స్ కు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. హాస్పిటల్ చైర్మన్ చంద్రయ్య హిమాయత్ నగర్ లో రామన్ గౌడ్ కోరిక మేరకు త్వరలో మరిన్ని వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. లక్డి కపూర్ లోని హాస్పిటల్ లో అవసరమైన వారికి ఉచిత కన్సల్టేషన్ సైతం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది ,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు భరద్వాజ్ ,నాయకులు జాకీ, జైస్వాల్, సాయి తదితరులు పాల్గొన్నారు.




## ఐకమత్యంతో ముందుకు సాగుతున్నాం డివిజన్‌ను అభివృద్ధి చేసుకుంటున్నాం

**• వనస్థలిపురం డివిజన్ అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు మంజూరు • సమస్యలు లేని డివిజన్‌గా వనస్థలిని తీర్చి దిద్దుతాం • వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని కాలనీలలో ఎటు చూసినా వరద నీరు, డ్రైనేజీ లీకేజీలు, వీధుల్లో మురుగు నీటి పారుదల ఈ సమస్యల నుంచి కాలనీలను గట్టెక్కించేందుకు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిదుల సహకారంతో అందరం కలిసి కట్టుగా ముందుకు సాగుతు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్నామని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలోని క్రిస్టియన్ కాలనీ, రాజిరెడ్డి, వెంకటరమణ కాలనీ,న్యూ వెంకటరమణ, హస్తినాపురం ఈస్ట్ కాలనీలు, పద్మావతీనగర్ కాలనీలు వరద నీటి మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని రాజిరెడ్డినగర్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్పోరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కోట్ల రూపాయల నిదులు మంజూరు చేయించామని కొన్ని పనులు ప్రారంభమయ్యాయని మరి కొన్ని పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. ముఖ్యంగా సోమనాధ క్షేత్రం గుట్టపై నుంచి వచ్చే వరద నీరు, ఇసుక మూలంగా కాలనీలోని డ్రైనేజీలు నిండి వీధుల్లో వరద నీరు, మురుగు నీరు ప్రవహిస్తుందన్నారు. అందుకోసం డెల్టా ఆసుపత్రి నుంచి హెచ్‌పి పెట్రోల్ బంకు వరకు ఉన్నవరద నీటి కాలువను పునరుద్దరిస్తామన్నారు. క్రిష్టియన్ కాలనీ నుంచి హెచ్‌పి పెట్రోల్ బంకు వరకు డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి కోసం 1.93 కోట్ల రూపాయలు మంజూరు చేయించామని కార్పోరేటర్ తెలిపారు. డివిజన్ పరిధిలోని వనస్థలి హిల్స్‌లో వరద నీటి మూలంగా ఏర్పడే సమస్య పరిష్కారానికి 13 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు తెలిపారు. గుంటి జంగయ్యనగర్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి 50 లక్షల రూపాయల నిధులు, రోడ్ల నిర్మణానికి 21 లక్షల రూపాయలు మంజూరు చేయించామని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో వనస్థలిని అన్ని విధాలుగా మరింత అభివృద్ధి చేసుకుంటామని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో రాజిరెడ్డి కాలనీ అధ్యక్షులు టి. విష్ణుమూర్తి, క్రిస్టియన్ కాలనీ అధ్యక్షులు హరీందర్‌రెడ్డి, హస్తినాపురం ఈస్ట్ అధ్యక్షులు క్రిష్ణయ్యగౌడ్, వెంకటరమణ కాలనీ నుంచి యాదవరెడ్డి, నవీన్‌కుమార్, న్యూ వెంకటరమణ కాలనీ అధ్యక్షులు రమేష్‌గౌడ్, శంకర్, నర్సింహ్మ, విజయేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శివారు కాలనీలపై దృష్టి సారించండి లోతట్టు ప్రాంత కాలనీలకు ప్రత్యేక నిదులు మంజూరు చేయండి

**జిహెచ్‌ఎమ్‌సి అధికారుల సమీక్షా సమావేశంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనగర శివారు ప్రాంతమైన బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ లోని కాలనీలలో సమస్యలు కో కొల్లలుగా ఉన్నాయని పెరుగుతున్న కాలనీలలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌళిక సదుపాయాలు కల్పించాల్సిన ఆధ్యత జిహె చ్‌ఎమ్‌సిపై ఉందని అందుకోసం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు. జిహెచ్‌ఎమ్‌సి హయత్‌నగర్ సర్కిల్ క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ కమీషనర్ టి యాదయ్య ఆధ్వర్యంలో వర్షాకాలంలో కాలనీలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల సమీక్షా సమావేశంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని కాలనీలలో ఏర్పడే సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించే విధంగా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. డివిజన్ అభివృద్ధి సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందించాలని ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఎంటమాలజీ, యుజిడి సెక్షన్, వెటర్నరీ ఇతర సంబందిత అధికారులు సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగాలన్నారు. వర్షకాలం దృష్ట్యా అనేక కాలనీలలో వర్షపునీరు నిలిచి కాలనీల వాసులు ఇబ్బంది పడుతున్నారని, పలు కాలనీలలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని సమావేశంలో కార్పోరేటర్ లచ్చిరెడ్డి వివరించారు. ఈ సమావేశంలో హయత్‌నగర్ కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, నాగోల్ డివిజన్ కార్పోరేటర్ చింతల అరుణ యాదవ్, జిహెచ్‌ఎమ్‌సి ఇఇ సురేష్‌బాబు, డిఇ దామోదర్‌రావు, ఎసిపి పావని, టిపిఎస్ మన్సూర్, డిఇ లావణ్య, వెటర్నరీ ఆఫీసర్ యాదగిరి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ అజీమ్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నేడు టీ హబ్‌లో 'సోసియా వుడ్ 2024' సదస్సు

**హాజరుకానున్న ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**



హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సోషియావుడ్ 2024 సమ్మిట్ నిర్వహించనున్నట్లు ఎండ్ నౌ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అనిల్ రచమల్లు తెలిపారు. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో డాక్టర్ విజయ్ భాస్కర్ తో కలసి కార్యక్రమ బ్రోచర్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమ్మిట్ యొక్క ఈ రెండవ ఎడిషన్లో 350 మంది టాప్-క్లాస్ ఇన్ఫ్లుయెన్సర్లు, విశిష్ట అతిథులు ఉంటారని తెలిపారు. ఈ ఈవెంట్గా డిజిటల్ కమ్యూనిటీలో ఒక మైలురాయిగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం నేడు టీ హబ్, మార్వెల్, 5వ అంతస్తులో ఉ.9 నుండి సా. 6 వరకు జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ రావు, ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఏడీజీపీ శిఖా గోయల్, డీఐజీ ప్రకాష్ రెడ్డి, ఫేమస్ యాంకర్ సుమ కనకల, యాక్టర్ విరాజ్ అశ్విన్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు శివ, లిఖిత్ గౌడ్, భార్గవ్, గాయత్రి పాల్గొన్నారు

## శ్రీనిధి గ్లోబల్ స్కూల్‌లో గ్రీన్ డే సెలెబ్రేషన్స్

**మొక్కలు పెంపకం మీద అవగాహన కల్పిస్తూ విద్యార్థులు ర్యాలీ..**

**స్కూల్ ఆవరణలో మొక్కలు నాటిన విద్యార్థులు**



హైదరాబాద్, మేజర్ న్యూస్: విద్యార్థులలో హరితహారం పై అవగాహన పెంచేందుకు పాఠశాల ఉపాధ్యాయులు వన మహోత్సవం ను నిర్వహించారు. పద్మనగర్, పేస్2, శ్రీనిధి గ్లోబల్ స్కూల్ లో మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరిస్తూ ర్యాలీ చేపట్టారు. సంస్థమానవాళికి ప్రాణవాయువు అందించే మొక్కలను ఇంటింటా పెంచాలన్ని నినాదాలు చేశారు.విద్యార్థులు ప్రతి ఒక్కరు నాటిన మొక్క ను సంరక్షణ తీసుకోవాలని కోరారు. మొక్కలు నాటితేనే వర్షాలు వస్తాయి, వర్షాలు వస్తేనే పంటలు పండుతాయి అంటు విద్యార్థులు చేసిన నినాదాలు అందరిని ఆలోపించేసాయి. స్కూల్ ఆవరణలో విద్యార్థులు మొక్కలు నాటారు. గ్రీన్ డే సెలెబ్రేషన్స్ భాగంగా ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వర రావు, ప్రెసిడెంట్ నల్లపాటి రాజేశ్వరి, ప్రిన్సిపల్ కోమలా దేవి, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

# సన్మానం



తెలంగాణ పౌర గ్రంథాలయ సంస్థల డైరెక్టర్ ఏబీఎన్ రాజు ను ఔట్సోర్సింగ్ ఉద్యోగులు శాలువాతో సత్కరించారు శాలిని ఉమా మహేశ్వరి కీర్తి సునీత. ఉద్యోగులు పాల్గొన్నారు.హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పీ.పద్మజ ఉద్యోగ సంఘా ల నేత శాగంటి అయో ధ్యా పాల్గొనారు.

**:ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడపడంలో సాయిచంద్ ది కీలక పాత్ర

▸▸ సాయిచంద్ కృషిని తెలంగాణ సమాజం ఏనాటికి మరువదు ▸▸ గాయకుడు, నాయకుడు సాయిచంద్ సంస్మరణ సభలో ▸▸ మాజీ మంత్రులు కే.టీ.ఆర్, హరీష్‌రావు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ ఉద్యమాన్ని నడపడంలో గాయకుడు, నాయకుడు సాయిచంద్‌ది కీలక పాత్ర అని, తెలంగాణ ఏర్పాటులో సాయి కృషిని తెలంగాణ సమాజం ఏనాటికి మరువదని బిఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రులు కే .టీ.ఆర్, హరీష్‌రావులు అన్నారు. గొప్ప గాయకుడు, నాయకుడు అయిన సాయిచంద్‌ను సమాజం కోల్పోవడం దురదృష్టకరమని వారు పేర్కొన్నారు. శనివార ం వనస్థలిపురం డివిజన్ పరిధి సాగర్ రోడ్డులోని జి.ఎస్,ఆర్ కన్వెన్షన్ హాల్‌లో గాయకుడు, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ అమరుడు సాయిచంద్ సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు కే.టీ.ఆర్, హరీష్‌రావులు హాజరై మరణించినా కూడా గాయకుడిగా సాయిచంద్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తాడన్నారు. ఈ సందర్భంగా సాయిచంద్ అభిమానులు, కళాకారులు రూపొందించిన సాయిచంద్ సంస్మరణ సంపుటిని మాజీ మంత్రులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోపెద్ద ఎత్తున పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కళాకారులు సాయిచంద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించి సాయితో ఉన్న అనుబంధాలను గుర్తు చేసుకున్నారు. సాయిచంద్ సహచరి నీరజ, సాయి కుమారుడు, కూతురుతో పాటు తండ్రిని పరామర్శిస్తు తామంతా సాయి కుటుంబానికిఅండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీశ్వర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దేవీప్రసాద్, దేశపతి శ్రీనివాస్, బాల్క సుమన్, ఎర్రోళ్ల శ్రీనివాస్, దూదిమెట్ల బాలరాజ్‌యాదవ్, గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, రావుల చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ప్రశాంతతకు దైవారాధన మంచి మార్గం : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద





జీడిమెట్ల మేజర్ న్యూస్ : మానసిక ప్రశాంతతకు దైవారాధన మంచి మార్గమని, దైవారాధనతో మానసిక ప్రశాంతత లభించడమే కాక చేపట్టిన ప్రతి పనిలో విజయం చేకూరుతుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. శనివారం 130 సుభాష్ నగర్ డివిజన్ ఫాక్స్ సాగర్ వద్ద గల శ్రీ బాలమురుగన్ టెంపుల్ మండలాభిషేక కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక వూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి కృాఎప కటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సూరారం డివిజన్ అధ్యక్షులు వుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు గుబ్బాల లక్ష్మీనారాయణ, బలరాం రెడ్డి, శ్రీనివాసరాజు, అడప శేషు, పద్మజా రెడ్డి, దుర్గారావు, రవికాంత్, కటింగ్ శ్రీను, దుబాయ్ శ్రీను, బాబాయ్, భద్రయ్య, సుబ్బారావు, తమిళయన్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి. కోటస్వామి, వైస్ ప్రెసిడెంట్ ఆర్.గణేశన్, జనరల్ సెక్రటరీ కె. చిన్న స్వామి, ట్రెసారార్ టి.భాస్కర్, జాయింట్ సెక్రటరీ ఎస్ ఆనందం, తమిళయన్స్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనుమతికి మించి నిర్మాణాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలి : కొంపల్లి అసోషియేషన్ సభ్యులు



కొంపల్లి మేజర్ న్యూస్ : తమ కాలనీ నందు ప్లాట్ నెంబర్ 5, 8, 2018, డి 51, 52లలో అనుమతికి మించి నిర్మించడం నిర్మాణాలు జరుగుతున్నాయని తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని
వెంకటేశ్వర కాలనీ, కొంపల్లి అసోషియేషన్ సభ్యులు శనివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కంక్టర్ ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అనేకసార్లు అక్కమ్మ నిర్మాణాలపై మునిసిపల్ కమీషనర్ కి కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని, కానీ వాళ్ళ ఏవిధమైన చర్య తీసుకోకపోవడం వల్ల అనుమతికి మించిన నిర్మాణాలు నిర్మించడం కొనసాగుతూనే ఉందన్నారు. ఈ విధంగా జరిగితే మిగతా స్థలాల వారికి కూడా అనుమతికి మించిన నిర్యాణం చేయడానికి అవకాశం ఇచ్చినట్లు అవుతుందని, ఈ విధంగాం కొనసాగితే కాలనీ వాసులకు అనేక సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. కాలనీలో రోడ్లు 15 ఫీట్ లతో చాలా చిన్నవిగా ఉండటం వలన వాహనాలు పార్కింగ్ చేయడానికి, స్థానికుల్లో రాక పోకలకు ఇబ్బంది ఎదుర్కొనవలసి ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా డ్రైనేజీ, మంచినీరు, విద్యుత్కు సంబంధించి అనేక సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అనుమతులకు మించి అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రైవేట్ పాఠశాలల విద్యా దోపిడీని అరికట్టండి

### పాఠ్య పుస్తకాల వ్యాపారానికి అడ్డుకట్ట వేయండి

### బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ప్రైవేట్ పాఠశాలల విద్యా దోపిడిని అరికట్టాలని, పాఠశాలల్లో పాఠ్య పుస్తకాల విక్రయానికి అడ్డుకట్ట వేయాలని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో విచ్చల విడిగా ఉన్న కార్పోరేట్ ప్రైవేట్‌పాఠశాలల యాజమాన్యాలు తాము చెప్పిందే వేధంగా వ్యవహరిస్తు విచ్చల విడిగా ఫీజులు వసూలు చేయడంతో పాటు తమ పాఠశాల రూపొందించిన ప్రత్యేక పుస్తకాలను మాత్రమే కొనుగోలు చేయాలంటు తల్లి దండ్రులకు హకుం జారీ చేస్తు విధ్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ మేరకు బిజెపి నాయకులతో కలిసి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి హయత్‌నగర్ మండల విధ్యాధికారికి వినతి పత్రం సమర్పించారు. తల్లిదండ్రులు పుస్తకాలను బయట కొనుగోలు చేస్తామన్నా కూడా మా దగ్గరే కొనుక్కోవాలి లేదంటే వెళ్లండి అంటూ యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను బెదరిస్తు విద్యను వ్యాపార మయంగా మారుస్తున్నారన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో మధ్య తరగతి ప్రజలు, ఉద్యోగులు ఉన్నారని పిల్లల భవిష్యత్తు కోసం తమ ప్రాంతంలోని ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తే ఫీజులు, పుస్తకాల పేరుతో దోపిడీ చేస్తున్నారని ఈ సందర్భంగా జక్కిడి ఎంఇఓకు వివరించారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ కోసం పేరెంట్స్ కమిటీలు వేయాలని, పాఠశాలలు ఇరుకుగదుల్లో నడుస్తున్నాయని, సరైన మౌళిక సదుపాయలు లేక పోవడం కూడా సమస్యగాఉందన్నారు. ముఖ్యంగా నారాయణ, చైతన్య పాఠశాలల్లో పాఠ్య పుస్తకాల దోపిడీ విపరీతంగా ఉందని ఆరికట్టాల్సిన అవసరం ఉందని సమస్యపై దృష్టి సారించి విద్యాదోపిడీని అరికట్టాలని ఈ సందర్భంగా బిజెపి నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్, తడకమళ్ల విజయ్‌కుమార్, నూతి శ్రీనివాస్, నాయిని శ్రీకాంత్‌రెడ్డిలు పేర్కొన్నారు.

# ఉపాధ్యాయిని సులోచన ఉద్యోగ విరమణ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల (ఇబ్రహీంపట్నం) స్కూల్‌అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయిని,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు గ్రహీత, కవయిత్రి గడ్డం సులోచన ఉద్యోగవిరమణ ఘనంగా నిర్వహించారు. జీహెచ్‌ఎం లావణ్య, సహ ఉపాధ్యాయులు, పాల్గొని సులోచనను అభినందించారు. ఆమె సేవలను కీర్తించారు. దోచుకోలేనిది చదవు అని చదువుంటే సమాజంలో ఏదైనా సాధించవచ్చునని ఈ సందర్భంగ సులోచన పేర్కొన్నారు. రిటైర్డ్ డీఈఓ మేడ్చల్ బీఎన్‌రెడ్డి, ఉపాధ్యయనేతలు రమేశ్, పరశురాం పాల్గొన్నారు. సులోచన దంపతులను ఆత్మీయంగా సత్కరించారు.

# సెట్విన్‌లో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు సత్కారం



చార్మినార్, మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ లో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పోస్టులలో పని చేసి పదవీ విరమణ చేస్తున్న వారిని సత్కరించే కార్యక్రమం శనివారం జరిగింది. వురానీ హవేలీలోని సెట్విన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాలరావు హాజరై సంస్థ లో పనిచేసి పదవి విరమణ చేస్తున్న సంస్థ సూపరింటెండెంట్ పిబిఎస్.ప్రసాద్ రావు, డ్రైవర్లు తౌఫిక్, మహమ్మద్ ఇబ్రహీం, అటెండర్లు శంషుద్దీన్, వి.నర్మదా, కె.లీలావతి, మహమ్మద్ ఖాసిం తదితరులను సత్కరించారు. సందర్భంగా ఏం డి వేణుగోపాలరావు మాట్లాడుతూ పదవి విరమణ చేసిన ఉద్యోగులు సంస్థకు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎకౌంట్స్ ఆఫీసర్ సురేష్ బాబు, మేనేజర్ ఎంఏ. మోఈజ్, సూపరింటెండెంట్ రాధాకృాఎష్ణ, సంస్థలో పనిచేస్తున్న కోఆర్డినేటర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఉద్యోగి పద్మ పదవీ విరమణ

### ఘనం గా సత్కరించిన ఉప - కమిషనర్, సిబ్బంది



ఆల్వాల్, మేజర్ న్యూస్ : గత 27 సంవత్సరాలుగా ఆల్వాల్ మున్సిపల్ కార్యాలయం లో పనిచేసి పదవీ విరమణ పొందిన పద్మను శుక్రవారం జి. హెచ్. ఎమ్. సి. ఆల్వాల్ ఉప –కమిషనర్, శ్రీనివాస్ రెడ్డి సిబ్బంది తో కలసి ఘనంగా సత్కరించారు. ఆల్వాల్ జి. హెచ్. ఎమ్. సి. కార్యాలయం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో వారు మాట్లాడుతూ విధుల్లో భాగంగా అందరితో కలసి, మెలసి తన ఉద్యోగ భాధ్యతలు నిర్వహించారని ఆమె చేసినా సేవలను కొనియాడారు.ఆమె శేష జీవితం సుఖ, సంతోషాలతో హాయిగా గదవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆమెను షాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఏ. ఎమ్. సి. నర్సిహ్మా రెడ్డి, లలిత్ కుమార్, డాక్టర్ మంజుల సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ఆల్వాల్ లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామిని ఆల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల విజయం శాంతి శ్రీనివాస్ రెడ్డి శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ఆమెను సాధారంగా వెదమంత్రాలతో ఆహ్వానించి ఆశీ ర్ వచనాలను అందించారు.

# రెండు ఎస్టీపీల ట్రయల్ రన్ ప్రారంభం

## ఎస్టీపిలను సందర్శించిన ఎండి అశోక్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : ఫతే నగర్, ఖాజాకుంట ఎస్టీపీలను ప్రారంభానికి సిద్ధం చేయాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. ఎస్టీపీ ప్రాజెక్టుల్లో భాగంగా ప్యాకేజీ-3 లో నిర్మిస్తున్న ఫతేనగర్, ఖాజాకుంట ఎస్టీపీలను శనివారం ఆయన సందర్శించారు.ముందుగా ఫతేనగర్ ఎస్టీపీ వెళ్లిన ఆయన.. అక్కడ వెట్ వెల్, ఎస్బీఆర్, బ్లోయర్ రూమ్ పరిశీలించారు. అనంతరం.. వెట్ వెల్ దగ్గర ఇన్ లెట్ పంపులను స్విచ్ ఆన్ చేసి ట్రయల్ రన్ ప్రారంభించారు. తర్వాత ఖాజాకుంట ఎస్టీపీకి వెళ్లారు. ఎస్టీపీ ప్రాంగణంలో పర్యటించి సీసీ రోడ్లు, లైటింగ్ పనుల్ని పరిశీలించారు. ముగింపు దశలో ఉన్న పనుల్ని పూర్తి చేసి.. ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం . వెట్ వెల్ దగ్గర ఇన్ లెట్ పంపులను స్విచ్ ఆన్ చేసి ట్రయల్ రన్ ప్రారంభించారు. ఖాజాకుంట ఎస్టీపీని ఆనుకుని ఉన్న మిగిలిన ఖాళీ స్థలంలో ల్యాండ్ స్కేపింగ్, పూల మొక్కలతో సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు. **ప్రారంభానికి సిద్ధంగా మరో 7 ఎస్టీపీలు..** జలమండలి ఎస్టీపీ ప్రాజెక్టుల్లో నిర్మిస్తున్న వాటిల్లో.. ఇప్పటికే 4 ఎస్టీపీలు ( కోకాపేట, దుర్గం చెరువు, పెద్ద చెరువు, నల్లచెరువు) ప్రారంభమయ్యాయి. మరో 6 ఎస్టీపీలు నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. వీటిలో మిరాలం, మియాపూర్-పటేల్ చెరువు, సఫిల్ గూడ, వెన్నెల గడ్డ, నాగోల్ ఎస్టీపీలున్నాయి. ఆగస్టులో నల్లగండ్ల, ముల్లకత్వ చెరువు, శివాలయ నగర్, పాలపిట్ట దగ్గర నిర్మిస్తున్న ఎస్టీపీలు ప్రారంభించనున్నారు.

ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ రఘు, సీజీఎం, జీఎం, ఎస్టీపీ ఇతర అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఎస్టీపీ ప్రాజెక్టు వివరాలు ...** నగరంలో మురుగు నీటి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటోంది. రోజూ ఉత్పన్నమయ్యే మురగు నీటిని వంద శాతం శుద్ధి చేయడానికి వీలుగా ఎస్టీపీల ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. ఈ ప్రాజెక్టులో భాగంగా 3 ప్యాకేజీల్లో మొత్తం రూ.3866.41 కోట్ల వ్యయంతో 1259.50 ఎంఎల్డీల సామర్థ్యం గల 31 కొత్త మురుగు నీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీ) నిర్మించ తలపెట్టింది. వీటి నిర్మాణ బాధ్యతను జలమండలిపై పెట్టింది. కాగా వీటిని మొత్తం 5 సర్కిళ్లలో నిర్మిస్తున్నారు. అధునాతన సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్ టెక్నాలజీతో కొత్త ఎస్టీపీల నిర్మాణం జరుగుతోంది. వీటి నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే.. రోజూ ఉత్పన్నమయ్యే మురుగును 100 శాతం శుద్ధి చేసే తొలి నగరంగా దక్షిణాసియాలోనే హైదరాబాద్ చరిత్ర సృష్టిస్తుంది. **ప్యాకేజీల పరంగా వివరాలు...** 1) ప్యాకేజీ- లో అల్వాల్, మల్కాజ్ గిరి, కాప్రా, ఉప్పల్ సర్కిల్ ప్రాంతాల్లో రూ.1230.21 కోట్లతో 8 ఎస్టీపీలను ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా 402.50 ఎమ్మెల్డీల మురుగు నీటిని శుద్ధి చేస్తారు.

2) ప్యాకేజీ- లో రాజేందర్నగర్, ఎల్బీ నగర్ సర్కిల్ ప్రాతాల్లో రూ.1355.13 కోట్లతో 6 ఎస్టీపీలను ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ 480.50 ఎమ్మెల్డీల మురుగు నీటిని శుద్ధి చేస్తారు. 3) ప్యాకేజీ- లో కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి సర్కిల్ ప్రాంతాల్లో రూ.1280.87 కోట్ల వ్యయంతో 17 ఎస్టీపీలను ఏర్పాటు చేసి, ఇక్కడ 376.50 ఎమ్మెల్డీల మురుగు నీటిని శుద్ధి చేయనున్నారు. **వంద శాతం మురుగు శుద్ధి లక్ష్యంగా..** హైదరాబాద్ అర్బన్ ఆగ్లోమెరేషన్ పరిధిలో ప్రస్తుతం రోజూ 1950 ఎంఎల్డీల మురుగు నీరు ఉత్పన్నమవుతోంది. ఇది జీహెచ్ఎంసీ ప్రాంతంలో 1650 ఎంఎల్డీలుగా ఉంది. ఇప్పటికే 25 ఎస్టీపీల ద్వారా 772 ఎంఎల్డీల మురుగు నీటిని (46 శాతం) శుద్ధి చేస్తున్నారు. ఇది దేశంలోని ఇతర నగరాలతో పోలిస్తే అధికం. మిగిలిన 878 ఎంఎల్డీల మురుగు నీటిని శుభ్రం చేయడానికి రూ.3866.41 కోట్ల వ్యయంతో కొత్తగా 31 ఎస్టీపీల నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టింది. 2036 సంవత్సరం వరకు రాబోయే కాలంలో ఉత్పన్నమయ్యే మురుగును వీటి ద్వారా శుద్ధి చేస్తారు.

# నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి : ఎమ్మెల్యే కేపీ. వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి అని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద130 సుభాష్ నగర్ డివిజన్ సూరారంకి చెందిన ఇందుకూరి పూర్ణచందర్ రాజు కుమార్తె అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వగా, ఆపరేషన్ చెయ్యాలని డాక్టర్స్ సూచించారు. ఆపరేషన్ చేయడానికి డబ్బులు లేవకపోవడంతో ఆసుపత్రిలో తమ కుమార్తె ఆపరేషన్ కై కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కేపీ.వివేకానంద్ ని కలిసి సమస్య వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 1,50,000 రూపాయల ఎల్ఓసిని తెప్పించి పూర్ణచందర్ రాజుకి ఇప్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి భరోసా కల్పిస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధితో ఎందరో పేదలకు ఆపత్కాలంలో ఆపన్న హస్తంలా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లక్ష్మీపతి రాజు, సత్తిబాబు, గిరిబాబు, నరసింహ, వేంకటపతి రాజు, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్లతో డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య సమీక్షా సమావేశం



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : హయత్ నగర్ సర్కిల్ లో డివ్యుటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య ఆధ్వర్యంలో సర్కిల్ కార్పొరేటర్లు మరియు ఉన్నతా. దికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు వర్షాకాలం నేపథ్యంలో ఎక్కడ కూడా వాటర్ స్టాగ్నేషన్ లేకుండా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ల సూచనల మేరకు అధికారులను ఆదేశించడం జరిగింది. రానున్న బోనాలు పండుగ సందర్భంగా ప్రతి ఆలయం వద్ద లైటింగ్ అరేంజ్మెంట్స్, ఆలయాల వద్ద మొరం మట్టి, మరమ్మత్తులు మరియు శానిటేషన్ చేపట్టవలసిందిగా కార్పొరేటర్లు అధికారులను కోరడమైనది. ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు కొట్టివేసిన చెట్టు కొమ్మలను వెంటవెంటనే తీసివేయాలని, వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని దోమలను అరికట్టేందుకు ప్రతి కాలనీలో ఫాగింగ్ చేపట్టాలని, ప్రతి డివిజన్ కు కొత్త వీధిలైట్లు మంజూరు చేయాలని కార్పొరేటర్లు అధికారులను కోరడం జరిగింది. ఈ సమావేశంలో నాగోల్ కార్పొరేటర్ శ్రీమతి చింతల అరుణ, మన్సురాబాద్ కార్పొరేటర్ శ్రీ కొప్పుల నరసింహారెడ్డి , హయత్ నగర్ కార్పొరేటర్ శ్రీ కళ్లెం నవజీవన్ రెడ్డి ,బి.యన్ రెడ్డి నగర్ కార్పొరేటర్ శ్రీ మొద్దు లచ్చి రెడ్డి ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ రమేష్ బాబు ,అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీమతి పావని ,ఎస్ డబ్ల్యూ ఎం డిప్యూటీ ఇంజనీర్ శ్రీమతి లావణ్య గారు, వెటర్నరీ అధికారి శ్రీ యాదగిరి , డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ బలరాం ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ దామోదర్ ,అసిస్టెంట్ ఇంజనీర్లు రాకేష్, చంద్రశేఖర్ రెడ్డి నరేంద్ర తేజ, సానిటరీ సూపర్వైజర్లు చంద్రశేఖర్ రెడ్డి అజీముద్దీన్, ఎంటమాలజీ ఏఈ శ్రీ రవీందర్నాథ్ రెడ్డి, సర్కిల్ రాంకీ టీం ఇన్చార్జ్ పాల్గొనడం జరిగింది.

# టీ 20 ప్రపంచ కప్ ఫైనల్‌కు సందర్భంగా మహ్మద్ క్యాప్ మార్ట్‌లో భారతీయ క్రికెటర్ల వలె మానెక్విన్స్ బొమ్మల ప్రదర్శన

చార్మినార్, మేజర్ న్యూస్: బ్రిడ్జౌన్లో జరిగిన టీ 20 ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా మ్యాచ్ జరగబోయే ఒక రోజు ముందు హైదరాబాద్ లోని పాతబస్తీ మదీనా సెంటర్ లోనున్న మహ్మద్ క్యాప్ మార్ట్ దుకాణంలో భారతీయ క్రికెటర్లను పోలిన బొమ్మలకు భారత క్రికెట్ జట్టు యొక్క ఐకానిక్ బ్లూ జెర్సీ దుస్తులను ధరింపజేసి నగరవాసుల చూపులను ఆకర్షించారు. మహ్మద్ క్యాప్ మార్ట్ మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ ఇలియాస్ బుఖారీ ఆధ్వర్యంలో ఈ బొ మ్మల ప్రదర్శన జరిగింది. మహ్మద్ క్యాప్ మార్ట్ లో భారత క్రికెట్ జట్టు యొక్క ఐకానిక్ బ్లూ జెర్సీలను తొడిగించి తన దుకాణం ముందున్న బొమ్మలను అలంకరించుకున్నాడు. ఈ ఉత్సాహభరితమైన ప్రదర్శన బాటసారులు, క్రికెట్ ఔత్సా హికుల దృష్టి ప్రత్యేకంగా ఆకర్షించింది, దీంతో ఈ ప్రాంతంలో క్రికెట్ పండుగ వాతావరణం నెలకొంది. ఈ విధంగా భారతీయ జట్టుకు తన వంతు మద్దతును మహ్మద్ క్యాప్ మార్ట్ మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ ఇలియాస్ బుఖారీ తెలియజేశారు.




# మెడిసిన్ విద్యార్థి చదువుకి బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

## మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ చేతుల మీదుగా అందజేత



కాప్రా,మేజర్ న్యూస్. చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ కు చెందిన అమర్నాథ్ గౌడ్ ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ మెడికల్ కాలేజీలో సీటు సాధించాడు.దీంతో తల్లిదండరులిద్దరూ చనిపోవడంతోమెడిసిన్ చదువు చదివే స్థోమత లేక పోవడంతో విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కేసిఆర్ చేతుల మీదుగా ఎర్రవెల్లి ఫాం హౌస్ లో ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా కేసిఆర్ మాట్లాడుతూ బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మెడిసిన్ సీటు సాధించిన వారికి 5 సంవత్సరాలకు అయ్యే ఫీజు మొత్తం చెల్లిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు నేమూరి మహేష్ గౌడ్, శివ గౌడ్ ,రాజేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీసీ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ నూతన సీసీ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డివ్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ రెడ్డీస్ ఎవెన్యూ 2సి లో రూ. 16లక్షల వ్యయంతో నూతనంగా ప్రారంభిస్తున్న సీసీ రోడ్డు పనులను డివ్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులను నాణ్యతతో, త్వరగా పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అనంతరం రెడ్డీస్ ఎవెన్యూ1ఎ, 1బి, 1సి లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరారు. ఇందుకు డివ్యూటీ మేయర్ సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ అరుణ్, రెడ్డీస్ ఎవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గురునాథ్, జనరల్ సెక్రెటరీ చుక్క సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ధనంజయ్, ట్రెజరర్ మురళి, జగన్ మోహన్, కాలనీ సభ్యులు, స్థానికులు, కాంట్రాక్టర్ అలీమ్, సంజయ్, తదితరులు తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్. కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి డివిజన్ లోని గౌరినాథ పురం కాలనీ లో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల ప్రధాన సమస్య అండర్ గ్రౌండ్ డ్రైనేజి అవుట్ లెట్ లేక కాలనీలో నిల్చిన మురికినీరు ప్రదేశాన్ని ఆయన సందర్శించారు. జిలమండలి జనరల్ మేనేజర్ సంతోష్ డిజిఎం సతీష్ ,రోహిత్ లను తక్షణమే కాలనీలో పర్యటించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో గౌరినాథ పురం కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి ,కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్ , పడమటి మల్లారెడ్డి , కందిగూడ బాబన్న, పీ సంతోష్ చారి , జి సత్యనారాయణ , అలీ , సిద్దిఖ్ , సురేందర్ రెడ్డి ,కాలనీ పాల్గొన్నారు .

# నిజాం కళాశాల మైదానంలో ఘనంగా హైదరాబాద్ రియలైజేషన్ టూర్ వేడుకలు

## పాల్గొన్న ప్రముఖ యోగ గురువులు, ధ్యానులు జనసంద్రంగా మారిన మైదానం



హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణలో ఉన్న ప్రతి మనిషికి సహజ యోగ ద్వారా వచ్చే ప్రశాంతతను, ఆనందాన్ని అందించటానికి గత మూడు రోజులుగా హైదరాబాద్ రియలైజేషన్ టూర్ ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శనివారం కాచిగూడ నుండి నిజాం కాలేజ్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ తీసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సహజ యోగ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గౌరు కృఎష్ణ మాట్లాడుతూ సహజయోగ ద్వారా వచ్చే అన్ని రకాల ప్రయోజనాలను వివరించారు. యోగ అనేది ఒక రకమైన వ్యాయామం కాదు. రాజ యోగాన్ని అన్ని ఆధ్యాత్మిక మార్గాల్లోనూ గొప్పదిగానూ, యోగాన్ని శాస్త్రీయంగా సాధన చేసే యోగి ఏ ఇతర ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించేవారి కన్నా కూడా శ్రేష్ఠుడని పేర్కొన్న శ్రీకృఎష్ణుడి వాక్కును పరమహంస యోగానంద కూడా పునరుద్ఘాటించారని ఆయన తెలిపారు. నిజమైన యోగి తాను భగవంతుడితో అంతరిక అనుశ్రుతి సాధించే వరకు ధ్యానం చేస్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.సుబ్బిరెడ్డి, రామ్మోహన్ రావు, మల్లారెడ్డి, సుప్రజ, సునీల్ అగర్వాల్ పాల్గొన్నారు.

# అల్వాల్‌లో నియాన్సీ ఫర్నిచర్ షో రూమ్‌ను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క





ఆల్వాల్ లో లయోల సుచిత్ర రోడ్డులో అబ్బుర పరిచే నూతన రూపాల్లో తయారు చేసిన ఫర్నిచర్, అన్ని హంగులతో వినియోగదారులను అకట్టు కునేవిధంగా ఏర్పాటు చేసినా షో రూమ్ ను యాజమాన్యం ఆహ్వానం మేరకు శనివారం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదునాతన ఆకృఎతులతో, అందంగా తయారు చేసిన గృఎహోపకరణాలు ఆకర్షిస్తూ వినియోగదారుల మన్ననలను పొందుతూ దిన దినాభివృఎద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు.అంతకు ముందు బిగ్ బాస్ ఫేమ్, నటి ఆశా అవుట్ లెట్ ను ప్రారంభించిన ఆమె షో రూమ్ కలియ తిరుగుతూ సందడి చేశారు.

# వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగరంలో చేపట్టిన వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇంజనీర్లు,డి.సి.హెచ్.ఎస్.,డి.ఎం.అండ్ హెచ్.ఓ.లతో నిర్వహించిన వంద పడకల ఆసుపత్రి భవన,ఆసుపత్రిలో ఓ.పి.డి.,కొత్త బ్లాక్ నిర్మాణ పనులు,సీతాఫల్‌మండిలో 30 పడకల అర్బన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్,కమాటీపురాలో 100 పడకల ఆసుపత్రి,చార్మినార్ ప్రభుత్వ నిజామియా టిబ్బి,కాలేజీ నిజామియా జనరల్ ఆసుపత్రిలో పునర్ నిర్మాణ పునరుద్ధరణ పనులు,కొత్త బ్లాక్‌ల నిర్మాణం, సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో సానిటేషన్, టాయిలెట్స్ బ్లాక్స్,యాకుత్‌పురా ఎస్.ఆర్.టి. కాలనీలో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్,బండ్లగూడ ఏరియా ఆసుపత్రిలో 50 పడకల ఆసుపత్రి, డబీర్‌పురా ఏరియా ఆసుపత్రిలో 100 పడకల,బార్కాస్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అప్‌గ్రేడేషన్ పనులు,లాలాపేట్ 30 పడకల అర్బన్ హెల్త్ కేర్ సెంటర్,అడ్డగుట్ట 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు,నల్లకుంట ఓ.పి.డి. బ్లాక్,సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ బిల్డింగ్,ఏర్రమంజిల్ ఎం.సి.హెచ్.లో 200 పడకల ఆసుపత్రి, కోఠిలోని ప్రభుత్వ ఈ.ఎన్.టి.,ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ నల్లకుంగట ఫీవర్ ఆసుపత్రిలో 100 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్,తదితర పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టెండర్ ప్రక్రియ మొదలుకాని వాటిని వెంటనే టెండర్లను పిలవాలని, నిర్మాణం మొదలైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో టి.ఎం.ఎస్.ఐ.డి.సి. సూపరింటెండెంట్ ఇంజనీర్ సురేందర్‌రెడ్డి,ఈఈ. చలపతిరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జె. వెంకటి,డి.సి.హెచ్.సి. డా. సునీత, టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. నాయుడు, డి.ఈ.పి. జగదీష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నాయకుడు ఆదం సంతోష్ జన్మదిన వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ్, రైల్వే కార్మిక నాయకుడు ఆదం సంతోష్ కుమార్ పుట్టినరోజు వేడుకలను నియోజకవర్గ పరిధిలో ఘనంగా నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఎమ్మెల్సీ బలమూరి వెంకట్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గములో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు అందరూ కంకణ బద్దులై కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వేలాదిమంది నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా జాతీయ గణాంక దినోత్సవ వేడుకలు









సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రశాంత చంద్ర మహలనోబిస్ జూన్,19,1893న కొల్‌కత్తాలో జన్మించారు. ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 2007 సంవత్సరంనుంచి ప్రతి ఏటా జాతీయ గణాంక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నారు. అందులో భాగంగా శనివారం 18వ జాతీయ గణాంక దినోత్సవం "విధాన నిర్ణయాలకు సమాచార వినియోగం" అనే ఇతి వృత్తంతో/నేపథ్యంతో జరుపుకోవడం ప్రత్యేకంగా మన అర్థ గణాంక శాఖకు దక్కిన గౌరవమని,మహలనోబిస్‌గారు రెండవ పంచవర్ష ప్రణాళికలో దేశ పారిశ్రామికీకరణకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, దేశ ఆర్థిక పురోగతికి పునాదులు వేసి,1931లో ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్‌ని స్థాపించి,వ్యవసాయం,జనాభా అధ్యయనాల్లో గణాంకాల పాత్ర ప్రాముఖ్యాన్ని ప్రపంచానికి తన గణాంకాల పరిశోధనలద్వారా శాస్త్రీయ గణాంక విశ్లేషణకు కొత్త కొత్త నమూనా పద్ధతులు రూపొందించి,భారతదేశంలో డేటా సేకరణ ప్రక్రియలను విప్లవాత్మకంగా మార్చి దేశ అభివృద్ధికి బాటలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి కార్యాలయంలో 18వ జాతీయ గణాంక దినోత్సవ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ముఖ్య అతిథిగా విచ్చేసి,వారి కరకమలముచేత "జిల్లా గణాంక దర్శిని-2023" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లడుతూ ఈ సంవత్సరం 18వ జాతీయ గణాంక దినోత్సవానికి నిర్ణయాల కోసం సమాచార వినియోగం నేపథ్యం ఇవ్వడంవల్ల మన దేశ సాంఘిక,ఆర్థిక ప్రణాళిక,అభివృద్ధికి విధాన రూపకల్పనలో గణాంకాల పాత్ర,ప్రాముఖ్యతపై ప్రజల్లో ముఖ్యంగా యువతరంలో అవగాహన కల్పించడం గణాంకాల దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ దిశగా ఈ శాఖలో ప్రచురణకి ప్రత్యేక శ్రద్ధ వహించి,కృషి చేసిన ప్రతి ఒక్క గణాంక అధికారికి సమాచారాన్ని సకాలంలో అందించిన జిల్లా అధికారులందరికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి డా. ఎస్. సురేందర్‌కూడ పాల్గొని గణాంక దినోత్సవ వేడుకల ప్రాధాన్యత,సుస్థిర అభివృద్ధి సూచీలు దేశ ఆర్థిక స్వాలంబన సాధించడానికి గణాంకాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించిన జిల్లా గణాంక దర్శిని-2023 పుస్తకంలో జనాభా,వాతావరణం, ఆరోగ్యం,కుటుంబ సంక్షేమం,విద్య,రవాణా, కమ్యూనికేషన్,బ్యాంకింగ్,ప్రజా ఆర్థిక వ్యవస్థసామాజీక భద్రత మొదలగు అంశాల సంపుటి విద్యావేత్తలకు, పరిశోధకులకు, అధికారులకు ,ప్రజా ప్రతినిధులకు,ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగపడుతుందని సురేందర్ తెలిపారు.

# కీర్తిరత్న 'బండారు'




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ఫెడరేషన్ ఆఫ్ ఎన్ఆర్ఐ కల్చరల్ అసోసియేషన్ (ఎఫ్ఎన్‌సీఏ)నగరానికి చెందిన సుజాత బండారు (కవయిత్రి, విద్యావేత్త ,సామాజిక సాంస్కృతిక సేవకురాలు)ఉగాది కీర్తిరత్న పురస్కారం అందుకున్నారు. ఎ మలేషియా కౌలాలంపూర్‌లో జరిగిన వేడుకలో ఈ పురస్కారం ఆమె అందుకున్నారు. సాంస్కృతిక రంగంలో చేస్తున్న విశిష్టసేవలకు గాను ఈ అంతర్జాతీయ పురస్కారాన్ని బండారు అందుకన్నారు. .తనకు ఈ పురస్కారం ప్రకటించినందుకు ఎన్ఆర్ఐ సంస్థ అంతర్జాతీయ అధ్యక్షులు డా.ఎంజేఆర్ వరప్రసాద్‌కు బండారు సుజాతా శేఖర్ ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు. కవయిత్రి బుచ్చయ్యశేఖర్‌గుప్త పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. మేడ్చల్ ,మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ను శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగాకలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోనీ అన్ని డివిజన్ల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం లో పలు మౌలిక సదుపాయాల కల్పన, జిల్లా ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల లో పలు అభివృఎద్ధి పనుల చేపట్టాలని కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి ,మాజీ కార్పోరేటర్ కొత్త రామారావు, నాయకులు కాసం మహిపాల్ రెడ్డి ,ఫైళ్ల ప్రవీణ్, నేమూరి మహేష్ గౌడ్ , కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు

# గచ్చిబౌలి డివిజన్‌లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం

## గౌలిదొడ్డి,కేశవ నగర్ బస్తీలలో అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నానని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి,కేశవ నగర్ బస్తీలలో జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ వాసులతో కలిసి పర్యటించి సమస్యలను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ బస్తీ లో మిగిలిన సీసీ రోడ్లు, భుగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను, మంచినీటి పైపులైన్లు, కరెంటు స్తంభాలు, స్మశాన వాటిక అభివృద్ధి, తదితర సమస్యలను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతా సమస్యలపై సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. దీంతో కార్పొరేటర్ తక్షణమే స్పందించి అక్కడే ఉన్న జీహెచ్ఎంసీ అధికారులకు వాటిని నోట్ చేసుకొని వీలైనంత త్వరగా అందుకు అవసరమైన నిధులు కేటాయించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. పక్కా ప్రణాళికతో భవిష్యత్తులో జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. పెరుగుతున్న జనాభా దృష్ట్యా డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకోని రావాలని ప్రజలను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి అధికారులు , వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి. కిషన్ గౌలి, సీనియర్ నాయుకులు బిక్షపతి, ఈశ్వర్, సునీల్,కృష్ణ, నర్సింగ్ నాయక్, శేఖర్, మన్నే రమేష్,సురేష్, మహేష్, సురేష్, బాలకృష్ణ,కిరణ్, శ్రీకాంత్,ప్రసాద్,బాబు,మేష, రాజు, శ్రీను, యాదయ్య, నగేష్, గోవింద్,బాబు,వెంకటేష్,కాశీ,కిరణ్ రెడ్డి, కోటి రెడ్డి,వెంకటేష్, గౌలిదొడ్డి,కేశవ నగర్ బస్తీ వాసులు, , స్థానిక నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన 84 మంది పోలీసు అధికారులు,సిబ్బందికి నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సభ కార్యక్రమం శనివారం బంజారహిల్స్ రోడ్ నెం.12లోగల నగర పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ నగర పోలీస్ కమీషనరేట్ విభాగంలో తమకు అప్పగించిన విధులను ఎంతో సమర్ధవంతంగా నిర్వహించి, ఎంతో మంచి పేరు తెచ్చుకుని,పోలీసు ఉన్నతాధికారులనుంచి మన్ననలు అందకుని పదవీ విరమణ పొందడం ఎంతో అభినందనీయమని ఆయన చెప్పారు. నగర పోలీస్ కమీషనరేట్‌కు మంచి పేరు,ప్రతిష్టలు రావడానికి అందరు సమిష్టిగా తమకు అప్పగించిన విధులను ఎంతో సమర్ధవంతంగా నిర్వహించడంవల్లనే మంచి రావడానికి సాధ్యపడిందన్నారు. పోలీసు విభాగంలో తమకు అప్పగించిన విధులను ఎంతో సమర్ధవంతంగా నిర్వహించి తమవంతు సేవలు అందించడం మరువలేనిదని, ప్రభుత్వ అధికార,ఉద్యోగులందరికి పదవీ విరమణ తప్పనిసరి అని, రిటైర్‌మెంట్ అయిన తర్వాత కుటుంబ సభ్యులతోకల్సి ఆనందమైన జీవితాన్ని గడపాలన్నారు. రిటైర్‌మెంట్ అనంతరం పోలీసు శాఖనుంచి రావల్సిన అన్ని రకాల బెనిఫిట్స్‌ను సకాలంలో మీకు అందించేవిధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. రిటైర్‌మెంట్ అనంతరంంకూడా భగవంతు మిమ్మల్ని నిత్యం ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం,కుటుంబ సభ్యులతో, కుటుంబాలకు ఏల్ల వేళలా సహాయ,సహకారం అందిస్తామని ఆయన చెప్పారు. .పదవీ విరమణ పొందిన వారిలో టిజి-ఐ.సి.సి.సి. అడ్మిన్ ఎస్.పి. జె. సురేందర్‌రెడ్డి, డి.సి.పి.హెడ్ క్వార్టర్స్ ఎం. బాపూరావు, అదనపు డి.సి.పి. టి.ఆర్-3 జె. రామారావు, సి.పి.ఆఫీస్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎన్.సుధా రాణి, ఉమెన్ సేఫ్ట్ వింగ్ ఇన్‌స్పెక్టర్ జె. జగన్నాథం,ఐ.సి.సి.సి.ఇన్‌స్పెక్టర్ బి. హనుమప్ప, ఎస్.ఐ.-25,ఏ.ఎస్.ఐ.లు-37,హెచ్.సి.లు-14,ఎల్‌జిఎస్-2 ఉన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సి.పి. జె. పరిమళ హానా నూతన్, ఇతర పోలీసు అధికారుల, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు ఎన్. శంకర్‌రెడ్డి,సంఘం సభ్యులు తదితరులు పాల్గొని పదవీ విరమణ పొందిన అధికారులను,సిబ్బందికి ఘనంగా వీడ్కోలు తెలియజేశారు.

# శాంతినికేతన్ వికలాంగుల పాఠశాలలో మదర్ ఫౌండేషన్ అన్నదానం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం లోని శాంతినికేతన్ మానసిక వికలాంగుల పాఠశాలలో శనివారం మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకరయ్య ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త మదర్ ఫౌండేషన్ చైర్మన్ చేపూరి శంకరయ్య మాట్లాడుతూ సామాజిక సేవలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మానసిక వికలాంగులను, అనాధలకు తమ వంతు సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు తమ పుట్టిన రోజు వేడుకల పేరుతో హంగు ఆర్భాటాలకు వెళ్లకుండా తమ వంతుగా అనాధలు, పేదలకు సహాయ సహకారం అందిస్తే బాటుంటుందని, తద్వారా అనాధలకు సేవ చేయడంలో మానసిక ఆనందం కలుగుతుందన్నారు. పాఠశాల నిర్వాహకులు బాలేశ్వర్ మాట్లాడుతూ అనాధలు, పేదల సేవలో మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీఅ అధ్యక్షులు చేపూరి శంకరయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాసుల ప్రంశుల్, కాసుల క్రిష్ణ, సరిత, లక్ష్మి, సొసైటీ సభ్యులు సిహెచ్ చైతన్య, వార్డెన్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారులు న్యాయం చేయాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మిత్రుని చేతిలో మోసపోయిన పోయి న్యాయం చేయాలని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తనకు అధికారులు న్యాయం చేయటం లేదని మహమ్మద్ ఓవైస్ ఆవేదన చెందారు. ఈ మేరకు హైదర్గూడా లోని ఎన్ఎస్ఎస్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అడ్వకేట్ మీర్ మన్సూర్ అలీతో కలిసి మాట్లాడారు. మెహదీపట్నం, నానా నగర్ వాసి అయిన తాను బంజారాహిల్స్ లోని రామ్ మోటార్స్ లో 2021 ఏప్రిల్ లో ఎంజి హెక్టార్ సెవెన్ సీటర్స్ కారు ( టీఎస్ 13 ఇవి 7727) ను ఈఎంఐ విధానంలో కొనుగోలు చేశానన్నారు. తన మిత్రుడు అదే రోజు తన నుంచి కారును తీసుకెళ్లి ఈరోజు వరకు తనకు అప్పగించ లేదని ఆవేదన చెందారు. వాహనం మొత్తం వేల రూ.21 లక్షలలో, డౌన్ పేమెంట్ కింద మూడున్నర లక్షలు చెల్లించిన తాను, గత 23 నెలలుగా ఈఎంఐ కడుతున్నానని తెలిపారు. ఇంకా 15 నెలల ఈఎంఐ మిగిలి ఉందని చెప్పారు. ఈ విషయమై బంజారాహిల్స్ పోలీస్ అధికారులను సంప్రదించి ఈనెల 24న తన మిత్రునిపై ఫిర్యాదు చేశానన్నారు. కానీ అధికారులు ఇంతవరకు ఫిర్యాదు పై చర్యలు తీసుకోలేదని అన్నారు. తన ఫిర్యాదు మేరకు తనకు అన్యాయం చేసిన వ్యక్తిని అరెస్టు చేసి తన వాహనాన్ని ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే పేదరికంలో ఉన్న తనకు ఆత్మహత్య శరణం అవుతుందని స్పష్టం చేశారు.

# మన కళలను విశ్వవ్యాప్తం చేస్తున్న 'విశ్వకర్మ'



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ఃసెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్‌కల్చర్.ప్రోగ్రాం కమిటీ సభ్యుడిగా డీఆర్‌కే విశ్వకర్మ తన ప్రతిభ చూపుతున్నారు. ఫిల్మ్ సర్టిఫికేషణ న్ బోర్డు ఎడ్వైజరీ ప్యానెల్ మెంబర్‌గా ఉన్నారు. ఇన్ఫర్మేషన్‌బ్రాడ్ కాస్టింగ్ సభ్యునిగా ఉన్నారు. మౌరిటీస్ తెలుగు మహాసభ కోఆర్డినేటర్‌గా ఉన్నారు. జానపద,గిరిజన నృత్యకార్యక్రమాలను గత 35యేళ్ళుగా సేవలు అందిస్తున్నారు. ఫోక్‌డ్యాన్స్ వర్కషాప్స్ నిర్వహిస్తున్నారు. అంతార్జాతీయ స్థాయిలో మన జానపద కళలను పరిచయం చేస్తున్నారు. ఆస్ట్రేలియా, వియత్నాం, శ్రీలంక, మైరిటిస్‌లో మన జానపద నృత్యప్రదర్శనలకు నాయకత్వం వహించారు.సింగిడి సంస్థ వ్యవస్థాపకులుగా వివిధ రంగాల్లో ప్రతిభావంతులను గుర్తించి సత్కరించడం దేశ విదేశాల జానపద, సంప్రదాయ అన్ని నృత్యరీతుల్లో కళాకారులను తీసుకువచ్చి నగరంలోనూ అంతర్జాతీయంగానూ ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. 13దేశాలను సందర్శించి మన తెలంగాణ, ఆంధ్ర రెండు తెలుగు ప్రాంతాల కళలను ప్రోత్సహిస్తున్నారు విశ్వకర్మ.

# సత్వర పరిష్కారం చూపాలి!

## జలమండలి ఎండి అశోక్ రెడ్డి వెల్లడి




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : వినియోగదారుల ఫిర్యాదులకు ప్రాధాన్యమిచ్చి.. సాధ్యమైనంత తొందరగా వాటిని పరిష్కరించాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన డయల్ యువర్ ఎండీ కార్యక్రమంలో ఆయన పాల్గొని వినియోగదారులతో మాట్లాడారు. ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల్ని ఒకే ప్లాట్ ఫాం పైకి తీసుకురావాలన్నారు. అలా చేస్తే.. వాటి కేటగిరీని బట్టి విశ్లేషించి చాలా వరకు సులభంగా పరిష్కారం చూపవచ్చున్నారు. సాయంత్రం 5 నుంచి 5.30 గంటల వరకు జరిగిన డయల్ యువర్ ఎండీ కార్యక్రమానికి నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి 13 మంది వినియోగదారులు ఫోన్ చేశారు. తాగునీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణ, నల్లా కనెక్షన్, లో ప్రెజర్ తదితర వాటిపై ఫిర్యాదు చేశారు. వాటిని నమోదు చేసుకున్న ఎండీ అశోక్ రెడ్డి.. పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు వినియోగదారులతో సంబంధిత జనరల్ మేనేజర్లు మాట్లాడి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ఆపరేషన్స్ డైరెక్టర్-1 అజ్మీరా కృష్ణ, రెవెన్యూ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్స్ డైరెక్టర్-2 స్వామి, సీజీఎంలు, జీఎంలు పాల్గొన్నారు.

# వివిఎన్ఆర్ విజేఐఈటికి దక్కిన ఐఎస్ఓ 21001:2018 గుర్తింపు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : వివిఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకి అంతర్జాతీయ ప్రమాణీకరణ సంస్థ ( ఐఎస్ఓ ) నుంచి ఐఎస్ఓ 21001:2018 ప్రమాణ పత్రం లభించింది. విద్యాసంస్థల్లోనే కార్య నిర్వహణ వ్యవస్థలకు దక్కే ఈ సర్టిఫికెట్ ఐఎస్ఓ నిర్దేశిత ప్రమాణాలకు తగినట్టుగా ఉన్నాయన్న నిర్ధారణ తర్వాత జారీ చేయబడుతుంది. పాఠంశాల రూపకల్పన, విద్యార్థులకు అనుకూలమైన అభ్యాస- బోధనా పద్ధతులు, మంచి వనరులు / వసతుల కల్పన, అభ్యసనకి అనువైన భద్రత వాతావరణం వంటివి సదరు విద్యాసంస్థల్లో ఉన్నట్టు నిరూపితమయ్యాక ఇస్తారని, తమ కార్య నిర్వహణ వర్గంలోని అందరూ కలిసికట్టుగా ఏళ్ల తరబడి చేసిన కృషికి తగిన ఫలితం అని కళాశాల ప్రధాన అధ్యాపకులు ఆచార్య సి డి నాయుడు తన హర్షాన్ని వ్యక్తం చేశారు. కళాశాలలో నడిపే విజ్ఞాన జ్యోతి సంస్థ అధ్యక్షులు దగ్గుపాటి సురేష్ బాబు ఈ సంద ర్భంగా తన ఆనందాన్ని ప్రకటిస్తూ గతంలోనే ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికెట్ ని పొందిన తమ కళాశాల ఈ ప్రాంతంలోని అత్యుత్తమ విద్యాసంస్థల్లో ఒకటిగా నిలిచి తమ విద్యార్థులకు పట్టభద్రులకు తగిన అవకాశాన్ని కల్పించడంలో ఈ ఐఎస్ఓ 21001:20181 ప్రమాణ పత్రం ఒక సూచకగా ఉండి తమ కళాశాల నిర్దేశిత మార్గంలో తగు లక్ష్యాలను చేరుకోవడానికి దోహదపడుతుం దని అభిప్రాయపడ్డారు. కళాశాల సంచాలకులు పరిపాలన డీన్ ఆచార్య బి చెన్నకేశవరావు మాట్లా డుతూ కళాశాల అత్యున్నత స్థాయికి చేస్తున్న ప్రమాణంలో ఈ సర్టిఫికెట్ ఒక మైలురాయి మాత్రమేనని, తమ గమనం అత్యుత్తమ నాణ్యతవైపుకి సాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. కళాశాలలోని అకడెమిక్ ఆడిట్ సెల్ సమన్వయకర్త, ఐఎస్ఓ ప్రమాణీకరణయత్నానికి సంధానకర్త అయిన ఆచార్య బీడీవి చంద్రమోహన్ రావు మాట్లాడుతూ విద్యాసంస్థల్లోనే కార్య నిర్వహణ, పాలనా వ్యవస్థకి వచ్చిన ఈ గుర్తింపులో కళాశాలకి చెందిన అందరి భాగస్వామ్యం ఉందని, ఈ సర్టిఫికేషన్ వలన తమ కళాశాలలో విద్య పట్ల ఉన్న ఉన్నతాశయాలని విద్యార్థుల తల్లిదండ్రు, రికటర్లు అర్థం చేసుకోవడం సులభం అవుతుందని వివరించారు.

# సికింద్రాబాద్ ఎంసీఈఎంఈలో 105వ స్నాతకోత్సవ వేడుకలు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : వచనం. 29 జూన్ 2024న సికింద్రాబాద్లోని మిలటరీ కాలేజ్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ మెకానికల్ ఇంజినీరింగ్ ఎమ్. సి. ఈ. ఎమ్. ఈ. లో 105వ కాన్వొకేషన్ వేడుక జరిగింది. రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్స్ సి.ఈ. ఓ., డాక్టర్ రమేష్ కంచర్ల అధ్యక్షతన 22 మంది టీఈఎస్-41 కోర్స్ అధికారులు కాన్వొకేషన్ వేడుకలు నిర్వహించారు. , రాయల్ భూటాన్ ఆర్మీకి చెందిన ముగ్గురు అధికారులు మరియు శ్రీలంక ఆర్మీకి చెందిన ఇద్దరు అధికారులతో సహజె. ఎన్. యు.,యొక్క ప్రతిష్టాత్మకమైన బి. టెక్., డిగ్రీలు పొందారు. లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వర్ష్నే,వి. ఎస్. ఎమ్., కమాండెంట్ ఎమ్. సి. ఈ. ఎమ్. ఈ., కార్ప్స్ ఆఫ్ ఈ. వి. ఈ.,యొక్క కల్నల్ కమాండెంట్ల స్ఫూర్తిదాయక ప్రసంగంతో ఈవెంట్ ప్రారంభ మైంది, వారు ప్రత్యేకమైన మైలురాయిని సాధించిన ందుకు యువ అధికారులను అభినందిస్తూ, సామర్థ్యాన్ని అభివృఎద్ధి చేయడంలో సాంకేతికతను స్వీకరించాలని వారిని ప్రోత్సహించారు. భారత



సైన్యం యొక్క ఆధునీకరణ ప్రయత్నాలు మరియు వ్యూహాత్మక సైనిక అనువర్తనాలతో సముచిత సాంకేతిక వురోగతిని ఏకీకృఎతం చేయడానికి ప్రయత్నించాలని వారిని కోరారు. టెక్నికల్ ఎంట్రీ స్కీమ్ శారీరకంగా చురుకైన, మానసికంగా దృఎఢమైన మరియు ఆధునిక రక్షణ సాంకేతికత



యొక్క సంక్లిష్టతలను అధిగమించడానికి మరియు జాతీయ భద్రతకు దోహదపడే శిక్షణ పొందిన అత్యంత శిక్షణ పొందిన సాంకేతిక అధికారులను భారత సైన్యంలోకి చేర్చడం లక్ష్యంగా పెట్టుకుంది. గత నాలుగేళ్లలో ఈ 22 మంది అధికారులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమగ్ర సైనిక శిక్షణతో మిళితం చేసి, వారిని 'టెక్నో వారియర్'గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఒక కఠినమైన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మాట్లాడుతూ ఎంసీఈఎంఈలో అత్యుత్తమ శిక్షణా ప్రమాణాలు ఉన్నాయని తెలిపారు.

# ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న విటెన్‌బర్గ్ యూనివర్సిటీ,

## హైదరాబాద్‌లో విద్యార్థులకు అవకాశాలు

హైదరాబాద్, మేజర్ న్యూస్: 180 సంవత్సరాల కు పైగా చరిత్ర కలిగిన ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ అయిన విటెన్బర్గ్ యూనివర్సిటీ ప్రపంచవ్యాప్తం గా విస్తరిస్తోంది.ముఖ్యంగా భారతీయ విద్యార్థులు దీనిపై బాగా దృఎష్టిసారిస్తున్నారు. భారతదేశం నుంచి వందలాది మంది విద్యార్థులను తమ గ్రాడ్యుయేట్ కోర్సులలోకి తీసుకుంటున్నట్లు ,శనివారం హైదరాబాద్లోని ఆదిత్య పార్క్ హోటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విటెన్బర్గ్ యూనివర్సిటీ ప్రకటించింది. ఒహాయోలోని స్ప్రింగ్ ఫీల్డ్ లాంటి డైనమిక్ మెట్రోపాలిటన్ ప్రాంతంలో ఉన్న ఈ యూనివర్సిటీ..ఎనలిటిక్స్లో ఎంఎస్ కోర్సును ప్రవేశపెట్టింది. దీంతోపాటు మరిన్ని అత్యాధునిక కోర్సులు అందిస్తోంది. ఒహాయో, మిడ్ వెస్ట్ ప్రాంతంలో శరవేగంగా ఎదుగుతున్న విద్యాసంస్థ గా విటెన్బర్గ్ యూనివర్సిటీకి దాని గ్రాడ్యుయేట్ ప్రోగ్రాంల వల్ల మంచి పేరు వచ్చింది. ఈ సందర్భం గా యూనివర్సిటీ ప్రవేశాల విభాగం వైస్ ప్రెసిడెంట్ మారిబెర్త్ స్టీవెన్స్ మాట్లాడుతూ, అంతర్జాతీయ విద్యార్థులకు ప్రవేశాలు కల్పించేందుకు కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నందుకు మేమెంతో గర్వంగా భావిస్తున్నాము. ఈ కొత్త కోర్సులతో ప్రధానంగా భారతదేశం నుంచి ఇటీవల ఎక్కువవు తున్న విద్యార్థుల అవసరాలు తీర్చగలం అన్నారు .అంతర్జాతీయ విద్యార్థుల రాక వల్ల మేం అందిస్తున్న కోర్సులు మరింత మెరుగవుతాయని చెప్పారు. ఎనలిటిక్స్, ఎంబీఏ లేదా ఎంఎస్బీఏ డిగ్రీలో అడ్వాన్స్ ఎంఎస్ ఉన్న నివుణుల అవసరం గణనీయంగా ఉంటుందని పరిశోధనలో తేలింది. మేనేజ్మెంట్, హెల్త్కేర్, ఫైనాన్స్, మార్కెటింగ్, లాజిస్టిక్స్, ఆపరేషన్స్ వంటి పరిశ్రమలు డేటా సైన్స్ గ్రాడ్యుయేట్లలో మాస్టర్స్ ఇన్ డేటా సైన్స్ గ్రాడ్యుయేట్లకు ఆరు అంకెల వేతనాలను అందిస్తున్నాయి, వారు మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి డేటాను తీసుకోగలరు, నిర్వహించగలరు, విశ్లేషించగలరు.



విటెన్బర్గ్ యూనివర్సిటీకి చెందిన ప్రత్యేక అంతర్జాతీయ సేవా భాగస్వామి, హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న యూనివర్సిటీ హబ్ డేటా ఎనలిటిక్స్ రంగంలో కీలక పాత్ర పోషిస్తోంది. విటెన్బర్గ్ యూనివర్సిటీ అడ్మిషన్ల ప్రక్రియపై యూనివర్సిటీ హబ్ వ్యవస్థాపకుడు డాక్టర్ అనిల్ పల్లా విశ్వాసం వ్యక్తం చేశారు. విటెన్బర్గ్ యూనివర్సిటీని భారతీయ విద్యార్థులకు పరిచయం చేయడం యూనివర్సిటీ హబ్కు గర్వకారణమని, ఇది వారి విద్యావకాశాలను విస్తృఎతం చేయడానికి సహాయపడుతుందని ఆయన పేర్కొన్నారు.డేటన్-స్ప్రింగ్ఫీల్డ్ ప్రాంతం చాలా వేగంగా ఎదుగుతున్న వాణిజ్య కేంద్రం. అమెరికాలో చారిత్రకంగా కూడా చాలా ముఖ్యమైన ఉత్పాదక కేంద్రం. ప్రధానమైన రవాణా మార్గాలతో కూడుకున్న వ్యూహాత్మక ప్రాంతంలో ఉండటం వల్ల మిడ్ వెస్ట్ ప్రాంతంలో వాణిజ్యం, పరిశ్రమలకు ఇది కీలక కేంద్రంగా మారింది. ఇక్కడ ఉన్న విస్తృఎత అవకాశాల ద్వారా విద్యార్థులకు సాయం చేయడానికి, మా కోర్సుల ద్వారా వాళ్లు తమ కెరీర్లో విజయవంతం కావడానికి వీలవుతుంది అని స్టీవెన్స్ తెలిపారు.



# నాగార్జున మాంటిస్సోరిలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

## ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు




వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధి శ్రీనివాసపురం కాలనీలోని నాగార్జున మాంటిస్సోరి ఐఐటి ఒలంపియాడ్ పాఠశాలలో శనివారం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి మాట్లాడుతూ కొత్త విద్యార్దులు పాత విద్యార్దులతో కలసి పోవడానికి ఈ ఫ్రెషర్స్ డే దోహదం చేస్తుందన్నారు. విద్యార్దులలో దాగిఉన్న నైపుణ్యాలను గుర్తించి వారిని ఆ రంగాలలో ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ప్రాథమిక స్తాయి నుంచి సి.సి.ఈ విధానంలో విద్యాబోధన చేస్తున్నందున ఈ ఏడాది పదో తరగతి పరీక్షాలలో 50 మంది జి.పి.ఎ 10 కి 10 పాయింట్లు సాధించారని విఠల్‌రెడ్డి తెలిపారు. తమ విద్యా సంస్థలలో విద్యా బోధనతో పాటు ఇతర అంశాలకు కూడా తగినంత ప్రోత్సాహం ఇస్తున్నామని విఠల్ రెడ్డి పేర్కొన్నారు. విశాలమైన అవుట్ డోర్,ఇండోర్ ఆట స్థలాలు, ఆదునికమైన సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లు ఆడియో విజువల్ క్లాస్ రూములు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగార్జున విద్యా సంస్థల అకాడమిక్ డీన్ ఎస్.రాజశేఖర్, సి.ఏ.ఓ.ఏ శేషారావు, వైస్ ప్రిన్సిపాల్ ఏ. లక్ష్మి, ఇన్‌ఛార్జీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారీ స్పందన : ఖుస్రో షా ఖాన్

ముషీరాబాద్,మేజర్న్యూస్ ః దయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమానికి భారీ స్పందన వచ్చిందని సికింద్రాబాద్ టీఎస్ఆర్టీసీ ప్రాంతీయ అధికారి ఖుస్రోషా ఖాన్ ఆనందం వ్యక్తం చేసారు. సుమారు 75 వినతిపత్రాలు వచ్చాయని, ప్రయాణికులు భారీగా పాల్గొని తమ విలువైన సూచనలు, సలహాలు అందించారని ఆయన ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

# విజయవాడలో తెలుగు ఫిలిం ఫెడరేషన్ కార్యాలయం ప్రారంభం

**ముఖ్య అతిధులుగా పాల్గొన్న తెలుగు ఫిలిం ఛాంబర్ ప్రధాన కార్యదర్శి దామోదర ప్రసాద్ కార్యాలయం లో మొదటి సంతకం పెట్టిన తెలుగు ఫిలిం అండ్ డిజిటల్ ఇండస్ట్రీ ఎంప్లాయెస్ ఫెడరేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని, జనరల్ సెక్రటరీ పి.ఎస్.ఎన్ దొర**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; తెలుగు సినిమా ని మరింత విస్తరించాలన్న ఉద్దేశ్యం తో ఆంధ్రప్రదేశ్ లోకూడా తెలుగు ఫిలిం అండ్ డిజిటల్ ఇండస్ట్రీ ఎంప్లాయెస్ ఫెడరేషన్ ఆద్వర్యం లో సేవలు అందించేందుకు విజయవాడ గాంధీనగర్ లో నూతన కార్యాలయాన్ని కౌన్సిల్ సభ్యుల సమక్షం లో ప్రారంభించారు. కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా పాల్గొన్న తెలుగు ఫిలిం ఛాంబర్ ప్రధాన కార్యదర్శి దామోదర ప్రసాద్ పాల్గొని మార్గదర్శకం చేసారు. విశాఖపట్నం కేంద్రం గా సినీపరిశ్రమ అభివృఎద్ధికి, సౌకర్యాల కల్పనకు ఎన్డిఏ కూటమి సహకరిస్తుందని ఆంధ్ర ముఖ్యమంత్రి ప్రకటించడం తెలుగు సినీ పరిశ్రమకే ఆనందదాయకంగా మారింది. తెలుగు ఫిలిం అండ్ డిజిటల్ ఇండస్ట్రీ ఎంప్లాయెస్ ఫెడరేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని, జనరల్ సెక్రటరీ పి.ఎస్.ఎన్ దొర మాట్లాడుతూ చాల ఆనందకరమైన విషయమన్నారు. విజయవాడ కేంద్రంగా విశాఖపట్నం, రాజమహేంద్రవనం, తిరుపతి కార్యాలయాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తామని చెప్పడానికి సంతోషిస్తున్నామని, ఆంధ్రా లో 24 అనుబంధ సంఘాల కళాకారులూ,ప్రతినిధుల సహాయ సహకారం తో తెలుగు ఫిలిం అండ్ డిజిటల్ ఇండస్ట్రీ ఎంప్లాయెస్ ఫెడరేషన్ ముందుకు సాగుతుందని ఫెడరేషన్అ ధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని, జనరల్ సెక్రటరీ పి.ఎస్.ఎన్ దొర పేర్కొన్నారు.

## ఘనంగా జిల్లా విద్యాశాఖలో విధులు నిర్వహిస్తున్న చక్రవర్తి-సరళాదేవిల రిటైర్‌మెంట్ వీడ్కోలు కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సర్వ శిక్షా అభియాన్ విభాగంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న చక్రవర్తి,ఆడిటర్‌గా విధులు నిర్వహిస్తున్న సరళాదేవిల వీడ్కోలు సభ శనివారం మధ్యాహ్నం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకలను టి.ఎన్.జి.ఓయూనియన్ హైదరాబాద్ జిల్లా స్కూల్ ఏడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,కార్యదర్శి ఎం.భాస్కర్,అసోసియేట్ ప్రెసిడెంట్ వి. డేవిడ్,కోశాధికారి ఎస్.డి. ప్రేమ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి పాల్గొని రిటైర్‌మెంట్ అవుతున్న చక్రవర్తిని,సరళాదేవిలకు పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమీషనర్ నర్సింగ్‌రావుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డు అయిన చక్రవర్తి,సరళాదేవిలను యూనిట్ ప్రతినిధులు కె.ఆర్.రాజ్‌కుమార్,ఎం. భాస్కర్,వి.డేవిడ్,ఎస్.డి.ప్రేమ్‌కుమార్‌లుకల్సి వారిని ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరి జయంతి,పబ్లిసిటీ సెక్రెటరి ఎం.వై.రవి,సభ్యులు ముజాహిద్ అలీ, చారిరమేష్, సూర్య,అరుణ జ్యోతి,లావణ్య, మీర్జా,శ్రీనివాస్‌బాబు, ఫరూఖ్‌అలీ,విజయలక్ష్మి, సి.రాజశేఖర్,ప్రవీణా,బాల్‌రాజ్,శ్రీనివాస్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## వేంబావి గ్రామ మదర్ డెయిరీ చైర్మన్‌గా నక్క శ్రీ శైలం ఏకగ్రీవ ఎన్నిక



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃచిట్యాల మండలం వేంబావి గ్రామ మదర్ డెయిరీ చైర్మన్ గా ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థి సంఘం నాయకుడు నక్క శ్రీశైలం యాదవ్ నాలుగవ సారి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అండదండలతో జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో పాటు జిల్లా, మండల కాంగ్రెస్ నాయకుల సహకారంతో నలుగవ సారి మదర్ డెయిరీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ శైలం యాదవ్ జిల్లా స్థాయిలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కాంగ్రెస్ పార్టీ చిట్యాల మండల నాయకులు కోరుతున్నారు. ఈ సందర్భంగా నక్క శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాజకీయాలకు అతీతంగా వేంబావి గ్రామ పాల సంఘం అభివృద్ధికి చైర్మన్‌గా శక్తి వంచన లేకుండా కృషి చేస్థానన్నారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అద్దెల లింగారెడ్డి తో పాటు పాలక వర్గ సభ్యులతో కలసి ఎమ్మెల్యే వేముల వేరేశంను కలిసి కృతజ్ఞతలు తెలియజేశామని శ్రీ శైలం యాదవ్ తెలిపారు. పాల సంఘంతో పాటు గ్రామాబివృద్ధి కోసం కృషి చేయాలని అందుకు తన సంపూర్ణ సహాకారం అందుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని ఆయన వివరించారు.

## ఐదేళ్లు గ్రామాలాభివృద్ధికి సహకరించిన ఎంపీటీసీలు

-ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా -ఐదేళ్లు ఎంపీటీసీలతో కలిసి పనిచేయడం సంతోషంగా ఉంది -ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి





చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 29) ఃఐదేళ్లు గ్రామాల అభివృద్ధికి ఎంపీటీసీలు, అధికారులు ఎంతో సహకరించారని ఎంపీపీ మల్గారి విజయలక్ష్మిరమణారెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో శనివారం చివరి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఐదేళ్లు చేసిన అభివృద్ధి పనులపై చర్చించుకున్నారు. అనంతరం ఎంపీటీసీలను శాలువాలు, పూలమాలలతో సన్మానించి మెమోంటోలను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....పార్టీలు వేరైన గ్రామాల అభివృద్ధికి ఎంపీటీసీలందరూ సహకరించాలని తెలిపారు. అధికారులు సైతం బాగా పనిచేశారని కొనియాడారు. ఐదేళ్లు విద్యాభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకున్నామని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. మరోసారి భగవంతుడు అవకాశం ఇస్తే ప్రజలకు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అధికారం ఉన్న లేకున్న ప్రజలకు, అధికారులకు అందుబాటులో ఉంటానని, ఎలాంటి సమస్యలైన పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లాప్పుడు కృషి చేస్తానని, విద్య, వైద్యం బాగుంటే దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఎంపీటీసీలందరూ తనకు ఎంతో సహకారం అందించారని,వారి సేవలను మరువలేనివని తెలిపారు. సర్వసభ్య సమావేశంలో పలు అంశాలను అధికారులు వెల్లడించారు. జీరో కరెంట్ బిల్లు రానివారు ప్రజాపాలన రశీదుతో ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని విద్యుత్ ఏఈ తెలిపారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలో బాలికలను చేర్చుకోవడం లేదని హస్టల్ వార్డెన్ తెల్పడంతో ప్రధానోపాధ్యాయుడు ఖాజాపాషా స్పందించి తమ పాఠశాలలో చేర్చుకుంటామని, ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని చెప్తుతుందన్నారు. ఆదర్శ పాఠశాలలో నీటి సమస్య ఉందని మిషన్ భగీరథ అధికారుల దృష్టికి ఎంపీపీ తీసుకురావడంతో నల్లా కనెక్షన్ ద్వారా నీరు సరిపోవడం లేదని, బోరు మోటర్ కావాలని ఏఈ తెలిపారు. దేవరంపల్లి-ఆలూర్ పూర్తిగా గుంతలుగా మారిందని ఎంపీటీసీ నరేందర్ అధికారుల దృష్టికి తీసుకురాగా ఎంపీడీవో స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. స్కూల్, కళాశాల సమయానికి బస్సులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధనపు బస్సులు వేయించాలని ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈసమావేశంలో వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, ఎంపీడీవో హిమాబింధు, ఎంపీటీసీలు సున్నపు వసంతం, గుండాల రాములు, కావలి రవీందర్, కిష్టయ్య, సత్యనారాయణ, మాధవి, ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## ఇర్విన్‌ను కొత్త మండలంగా ప్రకటించాలని బిజెపి నాయకుల నిరసన



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 29): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటిస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికి నూతన మండల ఏర్పాటులో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవరిస్తుందని ఆరోపిస్తూ శనివారం బిజెపి మండల కార్యదర్శి మాదాసు వెంకటయ్యగౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు, గ్రామస్థులతో కలిసి చారకొండ-ఆమనగల్లు ప్రధాన రహదారిపై బైటాయించి కొద్దిసేపు ధర్నా నిర్వహించారు. అనంతరం ఇర్విన్ కొత్తమండలంగా ప్రభుత్వం ప్రకటించాలని కోరుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వనతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెవైఎం నాయకులు ఇరివెంటి భూపేష్ చారి, దామర్ల అశోక్‌ప్రజాపతి, హరీష్ రెడ్డి, గుండె శ్రీశైలం, రాజురెడ్డి, జవాజి శంకర్, మాదాసు సత్యనారాయణ, బాతుక రమేష్, గణేష్, నరేష్, శేఖర్, రాజమోని మల్లేష్ , రాజు, శివ, శేఖర్, రాకేష్ , కొప్పుల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో ఐదు రూపాయల క్యాంటీన్ ప్రారంభించాలి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 29) : శంషాబాద్ మున్సిపాలిటీ అంబేత్కర్ చౌరస్తాలో ప్రభూత్వం ఐదు రూపాయల భోజన క్యాంటీన్‌ను ప్రారంబిం చాలని సీపీఐ పార్టీ తరపున సీపీఐ ఆద్వర్యంలో ఎమ్యేల్యే ప్రకాశ్ గౌడ్‌ని కలిసి వినతి పత్రం సమ ర్పించారు. ఎం దు కంటే శంషాబాద్ సెంటర్లో రోజువారి కూలీలు అడ్డా కూలీలు చుట్టుప్రక్కల గ్రామాల నుండి ప్రయాణికులు ఎందరో వుంటారు. వారందరికీ ఈ ఐదు రూపాయల భోజన క్యాంటీన్ ద్వార మంచి భోజనం అందుతుందని ఈ సందర్భంగా సీపీఐ నాయకులు ఎమ్యేల్యే ప్రకాశ్ గౌడ్‌కి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ మండల అధ్యక్షులు ప్రభు, మండల కార్యదర్శి నర్ర గిరి, జిల్లా సమితి సభ్యులు యాదగి తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## బీజేఎంపీ కార్మికులను తీర్థయాత్రలకు పంపిన డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 29) : బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ కార్పోరేషన్ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు తాను అండగా ఉంటానని కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ గ్రామానికి చెందిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను సొంత ఖర్చుతో తీర్థయాత్రలకు డిప్యూటీ మేయర్ పంపించారు. ఈ సందర్భంగా తీర్థయాత్ర బస్సును డిప్యూటీ మేయర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి రోజు క్రమం తప్పకుండా పారిశుద్ధ్య సిబ్బంది తమ విధులను ఎలాంటి అవరోధాలు లేకుండా నిర్వహిస్తారన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వారి ప్రాణాలను తెగించి పనులు చేస్తారన్నారు. అలాంటి వారికి కనీసం తన వంతుగా చేతనైన సాయం చేస్తున్నట్లు వివరించారు. కార్మికులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా గాయకుడు సాయిచంద్‌కు ఘన నివాళులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 29): తెలంగాణ రాష్ట్ర జానపద గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పోరేషన్ మాజీ చైర్మన్, స్వర్గీయ సాయిచంద్‌కు ఎంఆర్‌పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. సాయిచంద్ ప్రథమ వర్ధంతి పురస్కరించుకుని శనివారం కందుకూరు మండల కేంద్రం శ్రీశైలం జాతీయ రహదారిలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంద పెద్ద నర్సింహ, మాజీ ఎంపీటీసీ కొమ్మగళ్ల జంగయ్య, రాములు, కె.నర్సింహ, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 29) ఃరోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై ప్రదీప్ తెలిపిన వివరాల ప్రకారం....పామెన గ్రామానికి చెందిన మాచన్‌పల్లి పెంటయ్య ఈనెల 27న అదే గ్రామానికి చెందిన బర్కని క్రిష్ణతో కలిసి టీవీఎస్ ఎక్స్‌ఎల్(టీఎస్34జీ5463)పై షాబాద్ చౌరస్తా సమీపంలో రోడ్డు దాటుతుండగా షాబాద్ నుండి చేవెళ్లకు వస్తున్న యూనిక్రాన్ బైక్ (టీఎస్07హెచ్ఎఫ్6252)ను అజాగ్రత్త నడుపుతూ టీవీఎస్ వాహనాన్ని డీకొట్టడంతో క్రిష్ణ, బాలయ్యకు తీవ్రగాయాలయ్యాయి. గాయాలైన వారిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న బాలయ్య శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.